RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి
మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి


8లో..
రూ. 15 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ ఈ


8లో..
వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :136 గురువారం 05 ఫిబ్రవరి 2026 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in

## జాతిపితవా నువ్వు..?

ఫోన్ టాపింగ్ కేసులో నోటీసులు ఇస్తే జాతిపితకు నోటీసులు ఇచ్చారని, తెలంగాణ సమాజానికి నోటీసులు ఇచ్చినట్లే అని కొంతమంది పేర్కొనడం విడ్డూరంగా ఉందని కెసిఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ఎవరికి నువ్వు జాతిపితవు, నీ జాతికి నువ్వు జాతిపితవు కావచ్చు. తెలంగాణ సమాజానికి జాతిపిత అంటే ప్రొఫెసర్ జయశంకర్ లాంటివారు జాతిపిత అన్నారు. నీకు నోటీసులు ఇస్తే తెలంగాణ సమాజానికి ఇచ్చినట్లయితే.. నీ ఆస్తులన్నీ తెలంగాణ సమాజానివే నా అనే ప్రశ్నించారు. లేదా ఎన్ని కష్టాలు వచ్చినా తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ తెలంగాణ తల్లి అన్నారు. ఎస్ ఎల్ బి సి సొరంగంలో ఎనిమిది మంది చనిపోతే మామ అల్లుడు కొడుకు అందరు కలిసి దావతులు చేసుకున్నారని, ఎస్ఎల్బీసీ ఆగిపోయినట్లే అని సంతోషపడ్డారని, ఇలాంటివారు తెలంగాణకు మేలు చేస్తారా..? అని ఆయన అన్నారు.



# బీఆర్ఎస్, బిజెపిలకు డిపాజిట్లు రావద్దు



- సంక్షేమ పథకాల లబ్దిదారులంతా కాంగ్రెసుకు ఓట్లు వేయాలి
- పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం
- రేషన్ కార్డులు ఇచ్చాము, సన్న బియ్యం ఇస్తున్నాం
- మిర్యాలగూడ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

8లో..

1000 బస్సులకు యజమానులను చేశామన్నారు. 27 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీకి మహిళలకు రుణాలు ఇప్పించామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో 17472 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో 2028 కోట్లు ఖర్చు చేశామన్నారు. భవిష్యత్తులో వేలాది కోట్ల రూపాయలను తెచ్చి అభివృద్ధి చేస్తామన్నారు.



# ముస్లింల ఓట్ల కోసం కాంగ్రెస్ ఆరాటం

- ఎస్సీఎస్టీ నిధులు మైనార్టీలకు బదలాయింపు
- నిజాం నిరంకుశంపై అంకుశం దింపిన గడ్డ
- ఎన్నికల హామీలను తుంగలో తొక్కిన సిఎం రేవంత్
- మహబూబ్‌నగర్ ప్రచారంలో బిజెపి అధ్యక్షుడు నితిన్ నబిన్

మహబూబ్‌నగర్: తెలంగాణలో రాజకీయాలు చాలా దయనీయంగా ఉన్నాయని.. మనదేశ సంస్కృతి సంప్రదాయాలపై సీఎం రేవంత్ రెడ్డి దాడి చేస్తున్నారని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సిన్హా విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ అంటే ముస్లింల పార్టీ అని స్వయంగా ముఖ్యమంత్రే ప్రకటించారని గుర్తు చేశారు. బుధవారం నాడు మహబూబ్ నగర్‌లోని ఎంవిఎస్ కాలేజీ గ్రౌండ్‌లో బీజేపీ విజయ సంకల్ప సమ్మేళనం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రసంగించిన నితిన్ నబీన్.. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ నిధులను మైనార్టీలకు బదలాయించారని ఆరోపించారు. రాష్ట్రంలో 77 వేల ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు ఉందని గుర్తు చేశారు. ముస్లింల ఓట్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు ముస్లిం ఓటు బ్యాంకు కోసం కాంగ్రెస్ నేతలు ఆరాటపడుతున్నారని నితిన్ నబీబ్ విమర్శించారు. నిజాం నిరంకుశానికి వ్యతిరేకంగా ఈ గడ్డ నుంచి పోరాడారు. హైదరాబాద్ విముక్తి కోసం సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలులో విఫలమైంది. ఎన్నికల హామీలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. రైతు భరోసా, రుణమాఫీ, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఎస్సీలు, ఆదివాసీలు, బీసీలను ప్రభుత్వం మోసం చేసింది.


2లో..

తెలంగాణ మిర్చి రైతులకు
## గుడ్ న్యూస్
ఎనుమాముల మార్కెట్‌లో భారీగా పెరిగిన ధరలు
దేశీ మిర్చి క్వింటా 41,200 రూపాయలకు అమ్మకం

# రైతులందరూ ఏకమై రేవంత్ రెడ్డి వీపు పగలగొట్టడం ఖాయం

రేవంత్ రెడ్డి రెండున్నర ఏళ్లలో ఏ ఊర్లోనైనా, ఏ మున్సిపాలిటీలోనైనా తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదు. ఉన్న పథకాలను రద్దు చేయడం తప్ప కొత్తగా చేసిందేమీ లేదు. అందుకే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని చిత్తుగా ఓడించి బీఆర్ఎస్ అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజార్టీతో గెలిపించాలన్నారు.

- ముస్లిం సోదరులను కాంగ్రెస్ తీవ్రంగా మోసం చేసిందన్నారు .
- రెండున్నర ఏళ్లలో ఇమామ్, మౌజంలకు జీతాలు పెంచారా..?
- రూ. 4000 కోట్ల బడ్జెట్ పెట్టారా..?
- మైనార్టీ యువతకు ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇచ్చారా..?

విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లేదు. నిరుద్యోగులకు మొదటి ఏడాదిలో ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు రాలేదని మండిపడ్డారు. ప్రజలను మోసం చేసిన మీరు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు..?అని ప్రశ్నించారు.ఫిబ్రవరి నెల వచ్చినా ఇప్పటికీ రైతుబంధు డబ్బులు వేయలేదు.




2లో..

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో
తెలంగాణను అవమానించిన నీకు ఇక్కడేం పని
టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యలు


2లో..

స్పీకర్ తీరు రాజ్యాంగానికే
## గొడ్డలి పెట్టు
కళ్లముందు కనిపిస్తున్నా సాక్ష్యాలు లేవంటే ఎలా
జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కు క్లీన్‌చిట్‌పై కెటిఆర్ ఆగ్రహం


2లో..

## తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట

- సినీ పరిశ్రమ కేంద్రంగా హైదరాబాద్
- అన్ని భాషల వారు తరలివచ్చినా ప్రోత్సాహం
- ఉగాది రోజు గద్దర్ అవార్డుల ప్రదానం
- మీడియాతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

సకల భాషల సినీ ఇండస్ట్రీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు.


8లో..

లోక్‌సభలో విపక్ష సభ్యుల
## ఆందోళన
నేటికి వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా

# రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తోంది



గుంటూరు: సీఎం చంద్రబాబు ఏడాదిన్నరగా కావాలనే ప్రజలను మభ్యపెట్టే కార్యక్రమం చేపట్టారని సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మండిపడ్డారు. తిరుమల లడ్డు నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని రకరకాలుగా ప్రచారం చేశారని, చివరికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా అసత్య ప్రచారం చేశారని అసహనం వ్యక్తం చేశారు. దేవుడంటే ఏమాత్రం భయం, భక్తి లేకుండా రాజకీయాలు చేశారని ఫైర్ అయ్యారు. అంబటి రాంబాబు, జోగి రమేష్, విడదల రజని మీద దాడులు చేశారని.. వారు చేసిన తప్పేంటి? అని ప్రశ్నించారు. ఇదే ప్రభుత్వం ఎప్పుడూ ఉండదని, వచ్చే మూడేళ్లలో తమ ప్రభుత్వం వస్తుందని వైఎస్ జగన్ అన్నారు. టీడీపీ నేతల దాడిలో ధ్వంసమైన మాజీ మంత్రి అంబటి రాంబాబు ఇంటికి వెళ్లి.. ఆయన కుటుంబ సభ్యులను జగన్ పరామర్శించారు.వైఎస్ జగన్ మీడియాతో మాట్లాడుతూ? 'రాష్ట్రంలో జంగిల్ రాజ్యం నడుస్తుంది. భయానక వాతావరణంలో పాలన జరుగుతుంది. అంబటి, జోగి రమేష్ ఇళ్లపై దాడులు చూస్తే జంజిల్ రాజ్యం ఏ స్తాయిలో ఉందో తెలుస్తుంది. అంబటి, జోగి, కాకాణిలు చేసిన తప్పేంటి?. ప్రశ్నిస్తున్నారని మా వాళ్ళపై దాడులు చేస్తున్నారు. సీఎం చంద్రబాబు కుట్ర పూరితంగా జంతువుల కొవ్వు అని తప్పుడు ప్రచారం చేసాడు. ఆవు, పంది, చేప కొవ్వు అంటూ ఉద్దేశ్య పూర్వకాలంగా దేవుడి ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేసారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ గారికి దేవుడంటే భయం భక్తి లేవు. దుర్మార్గంగా తప్పుడు ప్రచారం చేశారు. కేంద్ర ల్యాబ్లు ఎలాంటి జంతువుల కొవ్వు లేదని రిపోర్ట్ ఇచ్చాయి. సీబీఐ అదే విషయాన్ని సుప్రీం కోర్టుకి రిపోర్ట్ ఇచ్చింది. తప్పు చేసి ఉంటే వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి పేర్లు సీబీఐ ఎందుకు చేర్చలేదు. సీబీఐ వాళ్లకు క్లీన్ చిట్ ఇచ్చింది. అసలు సీబీఐ విచారణ కావాలని సుప్రీమ్ కోర్టును కోరిందే వైవీ సుబ్బారెడ్డి. చంద్రబాబు, లోకేష్, పవన్లు చెంపలేసుకుని క్షమాపణ కోరాలి. క్షమాపణ చెప్పకుండా మళ్లీ అదే దుర్మార్గపు అపార్ధాలను ప్రచారం చేస్తున్నారు' అన్ని÷ర్ అయ్యారు.'సిగ్గు లేకుండా ప్లెక్సీలు వేయిస్తున్నారు. కుల మతాలను రెచ్చగొట్టే ప్లెక్సీలు పెట్టడం రాజ్యాంగ విరుద్ధం కాదా. ఇలానే మేము సూపర్ సిక్స్ అమలు చెయ్యలేదని ప్లెక్సీలు వేస్తే ఒప్పుకుంటారా. ప్లెక్సీలు పెట్టి ప్రజల్లో బావోగ్వేదాలు రెచ్చగొట్టేలా చెయ్యడం తప్పు కాదా?. ఇలాంటి దుర్మార్గాలను ప్రశ్నిస్తే మా వాళ్ళపై దాడులు చేయిస్తారా?. సీఎం చంద్రబాబుకి మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ణి కోరి గుడి నుండి వస్తుంటే దాడులు చేసారు. అంబటి రాంబాబుని పోలీసుల సమక్షంలో కర్రలు పట్టుకుని కారుపై దాడికి పాల్పడ్డారు. కారులో ఉన్న రాంబాబుని దారుణమైన భూతులు తిడుతూ దాడి చేసారు. ఒక్కడే ఉండటం వల్ల అంబటి ఆగ్రహానికి గురయ్యారు. అలాంటి సమయంలో నోట్లో నుండి రెండు తిట్లు వచ్చాయి. ప్రాణం మీదకి వచ్చినప్పుడు వచ్చిన తిట్లే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా తిట్టలేదు. సంస్కారం ఉన్న వ్యక్తి కనుక ఆ మాటలు రావడంపై బాధపడి.. వివరణ ఇచ్చాడు. తిట్లు వచ్చినందుకు చింతిస్తూ వెనక్కి తీసుకున్నాడు. అలాంటి సంస్కారం ఉన్న అంబటిని చేతనైతే పొగడాలి.. కానీ దుర్మార్గంగా హత్య చెయ్యడానికి ప్రయత్నించారు. ఏకంగా 8 గంటల పాటు హత్యకు ప్రయత్నించారు. ఎమ్మెల్యే గల్లా మాధవి ఆధ్వర్యంలో పోలీసుల సమక్షంలో దాడి చేశారు. ఇంట్లో మహిళలను ఇష్టం వచ్చినట్లు తిడుతూ ఫర్నీచర్ పగలగొట్టారు. కార్లు ధ్వంసం చేసి..

ఆఫీస్ కి నిప్పు పెట్టారు. పోలీసులు బాధ్యతగా వ్యవహరించి ఉంటే ఇలాంటి దాడులు జరిగేవా?. డీజీపీ ఆఫీస్ కూతవేటు దూరంలో ఉంది.. పక్కనే బెటాలియన్ ఉంది.. కంట్రోల్ చెయ్యలేరా?. అధికారులకు ఫోన్లు చేసినా ఒక్కరు ఎత్తలేదు.. పక్కా ఎ÷–లాన్ ప్రకారం హత్యాయత్నం చేసారు' అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హిందూ ద్రోహి పార్టీ వైసీపీ



అమరావతి: హిందూ ద్రోహి వైసీపీ అంటూ జనసేన సీనియర్ నేత, ఎమ్మెల్సీ నాగబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. వైసీపీపై ఫైర్ అవుతూ.. బుధవారం నాడు నాగబాబు ఓ వీడియో విడుదల చేశారు. ఆ వీడియోలో.. 'ఆది శంకరుల అద్వైతం. నేను పరమాత్మను నమ్ముతాను. హిందుత్వం అనేది ఒక ధర్మం. ఇది జియోగ్రాఫికల్ ఐడెంటిటీ. ఈ పుణ్య భూమిలో పుట్టిన ప్రతిఒక్కరూ హిందువే. నా ధర్మాన్ని గౌరవిస్తూ.. ఇతరులను కించపరచకుండా బతుకుతాను. అలానే అర్చకుల జీతభత్యాల గురించి నేను శాసనమండలిలో మాట్లాడాను' అని నాగబాబు తెలిపారు. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దారుణ ఘటనలను నాగబాబు ప్రస్తావించారు. '2020 సెప్టెంబర్ 6న అంతర్వేది రథం దగ్ధమైన రోజు. ఆనాటి వైసీపీ ప్రభుత్వం ఉద్యమాలకు తలొగ్గి కేసును సీబీఐకి అప్పగిస్తామని చెప్పింది. 2023లో ఆర్టీఐ కింద దరఖాస్తు చేస్తే.. అంతర్వేది కేసును అసలు తాము విచారణ చేయలేదని సీబీఐ వివరించింది. అంటే వైసీపీ నేతలు చేసిన ప్రకటనను అమలు చేయకుండా మోసం చేశారని తేలిపోయింది. మసి పూసి మారేడు కాయ చేయడంలో నిపుణులైన వైసీపీ నేతలు దీనిపై ఎందుకు మాట్లాడరు. అవతలి వారి వ్యక్తిగత జీవితాలపై వారికి ఉన్న ఆసక్తి.. హిందూ ఆలయాలపై ఎందుకు ఉంటుంది. రామతీర్థం రాముడు మనకు దైవం.. డిసెంబర్ 2020లో రాముడు తల నరికినా వైసీపీ ప్రభుత్వంలో చర్యలు లేవు. నామ్ కే వాస్తగా కేసులు పెట్టి.. చేతులు దులుపుకున్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యంతో దోషులను శిక్షించలేదు. మీరు, మీ మంత్రులకు ఇతర వ్యక్తుల సినిమాలపై రివ్యూలు ఇచ్చే శ్రద్ధ రాముడిపై ఎందుకు ఉంటుంది' అని ఆయన అన్నారు. అయోధ్యలో రామమందిరం కల సాకారం అయితే.. చంద్రబాబు, పవన్ వెళ్లి పాలు పంచుకున్నారు. నేడు హిందువులపై ఎక్కడ లేని ప్రేమ వలక పోస్తున్న ఆ నాయకుడు అయోధ్యపై ఒక్క పోస్టు అయినా పెట్టారా?. వెళ్లలేక పోయినా కనీసం స్పందిస్తూ.. ప్రకటన అయినా విడుదల చేశారా?. పేదల నుంచి కోటీశ్వరుల వరకు అందరూ తిరుమల వెంకన్నను దర్శనం చేసుకోవాలని చూస్తారు. అటువంటి కొండపై వసతుల ఛార్జీలు ఇష్టం వచ్చినట్లు పెంచేశారు. ఇది సామాన్యులకు భగవంతుడిని దూరం చేయడం కాదా?. మాఫియా కోసం పేద ప్రజలను వెంకన్న స్వామికి అందకుండా చేస్తారా?. కూరగాయలు బేరమాడినట్లు సేవల పెంపులో వైసీపీ నేత సుబ్బారెడ్డి బేరం ఆడిన విధానం అందరూ చూశారు. తిరుమలపై నువ్వు చేసిన దోపిడీ అంతా ఇంతా కాదు.. టీటీడీ కామన్ గుడ్ ఫండ్ ఇచ్చే కంట్రిబ్యూషన్ రూ.2.50 కోట్లు ఉండేది.. రూ.50 కోట్లకు ఒకేసారి పెంచేశావు' అని నాగబాబు విమర్శించారు.

తిరుపతిలోనే కాదు.. ఎక్కడ కొండ కనిపించినా గుండు కొట్టేయడమే మీకు అలవాటు. డిక్లరేషన్ ను గౌరవించడం మన సంప్రదాయం. అయినా బాధ్యత గురించి వైసీపీ నేతలకు చెప్పడం చెవిటోడి చెవిలో శంఖం ఊదినట్లే. పవన్ కల్యాణ్ తన సతీమణి, పిల్లలను తీసుకెళ్లినప్పుడు, అలానే మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం డిక్లరేషన్ ఇచ్చారు. అబ్దుల్ కలాం కంటే నువ్వు గొప్పోడివా.. నీ మంత్రి వచ్చి తిరుమల నీ అమ్మ మొగుడు కట్టాడా అంటాడా..?. అలా తలపొగరుతో మాట్లాడినందుకే 151 మధ్యలో 5 తీసేసి 11 సీట్లే ఇచ్చారు. అయినా నువ్వేమైనా మారావా.. డిక్లరేషన్ అడిగారని తిరుమల పర్యటన మానుకున్న చరిత్ర నీది.

సెక్యులర్, రిలీజియస్ ప్లేస్‌లకు తేడా తెలియని వ్యక్తివి నువ్వు. తిరుమల కల్తీ ఉదంతంలో అబద్దాలు చెబుతున్నారు' అంటూ వైసీపీపై నాగబాబు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.

## తిరుమల జోలికి వస్తే వినాశనం తప్పదు

న్యూఢిల్లీ: వైసీపీ నాయకులపై టీటీడీ బోర్డు సభ్యుడు భాను ప్రకాష్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. హిందువుల ఆరాధ్య దైవం కలియుగ వేంకటేశ్వర స్వామి, హిందువుల ఆధ్యాత్మిక రాజధాని తిరుమల క్షేత్రాన్ని రాజకీయాలకు దూరంగా ఉంచాలని సూచించారు. తిరుమల చుట్టూ రాజకీయాలు తిరిగితే వినాశనమే జరుగుతుందన్నారు. వైసీపీ నాయకులు తిరుమల చుట్టూ గిరిప్రదక్షిణ చేసి పుణ్యం సంపాదించుకోవాలని వ్యంగ్యంగా వ్యాఖ్యలు చేశారు. 2019 నుంచి 2024 వరకు తిరుమలలో చేసిన అపచారాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని భాను ప్రకాష్ రెడ్డి స్పష్టం చేశారు. వైవీ సుబ్బారెడ్డి ఢిల్లీకి వచ్చి కల్తీ నెయ్యిపై నీతులు మాట్లాడుతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో తామే అధికారంలోకి వస్తామని వైసీపీ నేతలు అనుకుంటున్నారని.. భోగి పండుగకు డ్యాన్సులు, దీపావళికి టపాసులు తప్ప జైత్రయాత్ర చేసేది లేదని వ్యంగ్యంగా విమర్శించారు. మనిషిలాగా ప్రవర్తించాలి కాని ఆంబోతులాగా కాదని టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి సూచించారు. ఏపీ ప్రజలు ఇప్పటికే వైసీపీని 11 స్థానాలకు పరిమితం చేశారని, అయినా సిగ్గు లేకుండా స్వామివారితో రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో తిరుమల లడ్డూలో నెయ్యి కాకుండా కల్తీ పదార్థాలు వాడారని సిట్ నివేదికలో స్పష్టంగా ఉందని భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. కొందరు వైసీపీ నేతలు బెదిరింపులకు పాల్పడుతున్నారని, ప్రజాస్వామ్యంలో ఉన్నామా లేక రాక్షస పాలనలో ఉన్నామా అని ప్రశ్నించారు. వైసీపీ నేతలకు జైత్రయాత్ర అనేది లేదని, ఎన్నడూ లేని విధంగా దీపావళికి జగన్ మోహన్ రెడ్డి టపాసులు కాల్చారని విమర్శించారు. టపాసులు కాల్చుకోవడానికి వైసీపీ నేతల శేష జీవితం సరిపోతుందని ఆయన సెటైర్ వేశారు. 2019–2024 మధ్య ఆంధ్రప్రదేశ్‌ను అప్పుల పాలు చేశారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు. రాష్టాన్ని ముందుకు తీసుకుపోతుంటే జగన్ మోహన్ రెడ్డి ఓర్వలేకపోతున్నారని అన్నారు. టా÷–గ్గ÷ట్ తిరుమలగా వైసీపీ నేతలు పని చేస్తున్నట్లు విమర్శించారు. వైసీపీ దుర్మార్గులు ఇప్పుడు ఏపీ మీద పడ్డారన్నారు. పారిశ్రామికవేత్తలు రాష్ట్రానికి వస్తున్నారని.. వైసీపీ నేతలు ఏడుస్తున్నారని వ్యాఖ్యానించారు. వైసీపీ పాలనలో ధృతరాష్ట్రుడి పాలన జరిగిందంటూ ఆయన వ్యాఖ్యానించారు. సిట్ నివేదికలో కోట్ల రూపాయలు హవాలా మార్గంలో చేతులు మారాయని తేలిందని భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. కల్తీ నెయ్యి వెనుక ఉన్న కుట్రదారులు, పాత్రధారులు బయటకు వస్తారని తెలిపారు. కుల రాజకీయాలకు ఆంధ్రప్రదేశ్‌ను వేదికగా చేసుకోవద్దని సూచించారు. ఆంబోతులను రోడ్లపైకి వచ్చి.. ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని ఫైర్ అయ్యారు. ఈరోజు ఇంకో నాయకుడు (జగన్) గుంటూరుకు బయలుదేరారని చెప్పారు. రోడ్డుపై ఆంబోతులు గొడవ చేస్తే వదిలేస్తామా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆందోళనలు.. జగన్ ప్రీ ప్లాన్ స్కెచ్‌గా భావిస్తున్నామని తెలిపారు. తాడేపల్లి నుంచి వచ్చిన ఆదేశాల మేరకే గందరగోళం చేస్తున్నారని భాను ప్రకాష్ రెడ్డి ఆరోపించారు.?

# తెలుగు చిత్ర పరిశ్రమకు పెద్దపీట



హైదరాబాద్: తెలుగు సినీ పరిశ్రమకు తెలంగాణ ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో గద్దర్ అవార్డుల జ్యూరీ సభ్యులతో డిప్యూటీ సీఎం కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌ను ఫిల్మ్ ఇండస్ట్రీకి కేంద్రంగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. అన్ని భాషల సినీ పరిశ్రమలు ఇక్కడికి విస్తరించేలా అనుకూల వాతావరణం కల్పిస్తామన్నారు. దీని ద్వారా సినీ రంగంలో యువత, టెక్నీషియన్లకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని వెల్లడించారు. కళల ద్వారా సమాజానికి తన జీవితాన్ని అర్పించిన మహానుభావుడు ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. అందుకే గద్దర్ పేరు మీద సినిమా అవార్డులను ప్రారంభించి సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకత ఆధారంగానే అవార్డులు ఇవ్వాలని జ్యూరీ సభ్యులకు సూచించారు. ఉగాది రోజు మార్చి 19న ఘనంగా అవార్డుల పంపిణీ జరగనుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. కాగా, ఫిబ్రవరి 6 నుంచి గద్దర్ అవార్డుల స్క్రీనింగ్ పక్రియ ప్రారంభమవుతుంది. దేశవ్యాప్తంగా ఫిలిం ఇండస్ట్రీకి హైదరాబాదును కేంద్రంగా చేయాలన్న ఆలోచనతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని భట్టి విక్రమార్క అన్నారు. బాంబే, కలకత్తా, చెన్నై వంటి పట్టణాల్లో సినీ ఇండస్టీ పెరగడానికి అంతగా అవకాశాలు లేవు, కానీ దేశంలో ఉన్న అన్ని భాషల ఇండస్ట్రీలను హైదరాబాద్‌లో విస్తరించడానికి సానుకూల అంశాలు అనేకం ఉన్నాయని తెలిపారు. సకల భాషల సినీ ఇండస్టీ, హైదరాబాద్‌కు తరలి వస్తే రాష్ట్ర యువతకు, టెక్నీషియన్లు, రైటర్లు, డైరెక్టర్లకు ఉపాధి లభిస్తుంది. సినీ ప్రపంచ మార్కెట్‌కు హైదరాబాద్ కేంద్రంగా మారుతుందని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్లూ ప్రింట్ ప్రభుత్వం తయారు చేస్తుందని చెప్పారు. గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు సినిమా రంగానికి సంబంధించిన అవార్డుల విషయంలో నిర్లక్ష్యం వహించి వదిలేస్తే, సమాజంలో అత్యంత ప్రభావం చూపే సామాజిక పరివర్తన తీసుకొచ్చే సినీ రంగాన్ని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అవార్డులు ఇచ్చి తిరిగి ప్రోత్సహించడం ప్రారంభించిందని వివరించారు.సమాజం కోసం కళల ద్వారా తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప మహానుభావుడు గద్దర్ అని డిప్యూటీ సీఎం కొనియాడారు. తెలంగాణ అంటే కళలు, విప్లవం, ప్రశ్నించడం, సున్నిత మనసుతో, ప్రేమానురాగాలతో కూడినదని, తెలంగాణ కళలు, సంస్కృతిని ప్రపంచానికి చాటిన గొప్ప వ్యక్తి గద్దర్ అని పేర్కొన్నారు. అందుకే వారి పేరు మీద గత సంవత్సరం నుంచి సినిమా అవార్డులు ఇవ్వడం ప్రారంభించి, సినీ రంగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రతిభ, పారదర్శకతలే ప్రమాణంగా సినిమా అవార్డుల ఎంపిక ఉంటుందని, గత సంవత్సరం జ్యూరీ సభ్యులు అవార్డుల ఎంపికను గొప్పగా నిర్వహించి, అభినందనలు పొందిన విషయాన్ని డిప్యూటీ సీఎం ఈ సందర్భంగా గుర్తు చేశారు. సినీ రంగ ప్రముఖులకు ఉన్న అనుభవాన్ని, నిబద్ధతను, సినిమా రంగం పట్ల వారికున్న అభిమానాన్ని దృష్టిలో పెట్టుకొని ఎఫ్ డి సి ద్వారా అందరితో సంప్రదింపులు జరిపి జ్యూరీ సభ్యులను ఎంపిక చేశారని, ప్రభుత్వ నుంచి కావలసిన సహకారాన్ని పూర్తిస్థాయిలో అందజేస్తామని తెలిపారు. ప్రతి పని సమాజానికి ఉపయోగపడాలి, ప్రజలకు జవాబు దారిగా ఉండాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గద్దర్ అవార్డుకు ఎంపిక చేసే సినిమాలో కమర్షియల్ అంశంతో పాటు సామాజిక సందేశం తప్పనిసరిగా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే రాబోయే రోజుల్లో సమాజంలో మంచి సినిమాలను ప్రోత్సహించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. ఈనెల 6 నుంచి గద్దర్ సినిమా అవార్డుల స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని, 19న ఉగాది పండుగ రోజు గద్దర్ అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ఈ సమావేశంలో జ్యూరీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ మిర్చి రైతులకు గుడ్ న్యూస్

వరంగల్: తెలంగాణలో మిర్చి ధరలు గణనీయంగా పెరుగుతున్నాయి, రైతులకు ఆశాజనకంగా మారాయి. వరంగల్ జిల్లా ఏనుమాముల వ్యవసాయ మార్కెట్‌లో దేశీ మిర్చి క్వింటా 41,200 రూపాయలకు, ఎల్లో మిర్చి క్వింటా 44,000 రూపాయలకు అమ్ముడయ్యింది. వండర్ హాట్ మిర్చి ధర ఒక్కరోజులో 5,000 రూపాయలు పెరిగి క్వింటా 37,100కి చేరింది. అంతర్జాతీయ డిమాండ్ పెరుగుదల, ఇతర రాష్టాల్లో ఉత్పత్తి తగ్గడం ఈ ధరల పెరుగుదలకు ప్రధాన కారణమని వ్యాపారులు తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా తక్కువ ధరల కారణంగా బాధపడ్డ రైతులకు ఈ పరిస్థితి పెద్ద ఊరటనిస్తుంది.వివిధ రకాల మిర్చి ధరలు ఊహించనంత వేగంగా పెరుగుతుండడం రైతుల ఆదాయాన్ని గణనీయంగా పెంచింది. ఎల్లో, దేశీ, వండర్ హాట్ మిర్చి వంటి రకాల డిమాండ్ అంతర్జాతీయంగా కూడా ఎక్కువగా ఉండటంతో మార్కెట్ ఉత్సాహంగా ఉంది. రైతులు తమ ఉత్పత్తిని పెద్ద ధరకు విక్రయించగలిగితే, ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. వరంగల్ ఎనుమాముల మార్కెట్‌లో ప్రతి రకానికి ప్రత్యేక ధరలు ఉన్నాయని, ధరల పెరుగుదల కొనసాగుతుందని అధికారులు తెలిపారు. ధరల పెరుగుదల రైతుల ఉత్సాహాన్ని పెంచింది, కానీ నిలకడైన ఆదాయం కోసం మంచి మార్కెట్ వ్యూహాలు అవసరం. పంటలను సరైన సమయంలో మార్కెట్లో విడుదల చేయడం, నిల్వ మరియు రవాణా సదుపాయాలను మెరుగుపరచడం కీలకం. అంతర్జాతీయ మార్కెట్ ట్రెండ్‌లను గమనించి, ధరల మార్పులపై రైతులు సరిగా నిర్ణయాలు తీసుకోవాలి. ఈ పరిస్థితులు, రైతుల ఆర్థిక

## పవన్ ఆంధ్రా రాజకీయాలు చూసుకో

హైదరాబాద్,: పవన్ ఒక ఆంధ్ర నాయకుడని, ఆయన తెలంగాణ వ్యతిరేకి అని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఘాటుగా వ్యాఖ్యానించారు.ఈ మేరకు పవన్ కల్యాణ్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. పవన్ తన రాజకీయాలను ఆంధ్రాలోనే చేసుకోవాలని, తెలంగాణలో ఆయన ప్రచారం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని స్పష్టం చేశారు. తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మద్దతుగా పవన్ కల్యాణ్ ప్రచారం చేస్తారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో మహేశ్ గౌడ్ ప్రాధాన్యత సంతరించుకున్నాయి. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారు. బీజేపీ నేతలు పవన్ కల్యాణ్‌ను భిక్షాం దేహీ అని అడిగారు' అని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో పవన్ తెలంగాణ గురించి చాలా నీచంగా మాట్లాడారని, అలాంటి వ్యక్తి మాటలు విని ఇక్కడి ప్రజలు ఓట్లు వేయరని అన్నారు. ఆయన మాటలను ఎవరూ విశ్వసించరని, ఆయన ప్రభావం తెలంగాణ రాజకీయాలపై శూన్యమని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.గతంలో తెలంగాణ రాష్ట్రం గురించి, తెలంగాణ వ్యక్తుల గురించి, భాష, సంస్కృతి గురించి దారుణంగా మాట్లాడారని మండిపడ్డారు. అందుకే పవన్ ను దిష్టి కల్యాణ్ అని అంటామని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ ప్రజలు అభివృద్ధి, సంక్షేమం కోరుకుంటున్నారుని.. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి సంక్షేమం, అభివృద్ధి ఇస్తుందని అన్నారు. అందుకే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతానికిపైగా మున్సిపాలిటీలు కాంగ్రెస్ గెలుచుకునే అవకాశం ఉందన్నారు. ఆ భయంతో పవన్ కల్యాణ్ లాంటి సినీ తారలను బీజేపీ నాయకులు అడుక్కునే పరిస్థితి వచ్చిందని విమర్శించారు. తెలంగాణలో పవన్ కల్యాణ్ ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని.. ఆంధ్రాలో రాజకీయాలు చేసుకుంటే మంచిదని పీసీసీ చీఫ్ సూచించారు.

## స్పీకర్ తీరు రాజ్యాంగానికే గొడ్డలి పెట్టు



హైదరాబాద్:ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ వరుసగా కొట్టివేస్తున్న తీరు రాజ్యాంగానికే గొడ్డలిపెట్టని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రే స్వయంగా జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్‌కి కండువా కప్పి కాంగ్రెస్‌లో చేర్చుకున్న ఫోటోలు, వీడియోలు కళ్లముందు కనిపిస్తున్నా ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను తిరస్కరించడం అర్థరహితం అన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లను స్పీకర్ కొట్టేయడంపై కేటీఆర్ స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. అటు సుప్రీంకోర్టు తీర్పును, ఇటు ప్రజాతీర్పును కాలరాసి గోడదూకిన ఎమ్మెల్యేలపై రాజ్యాంగబద్ధంగా చర్య తీసుకోకుండా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నడుచుకోవడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే. ఓవైపు జగిత్యాలలో మున్సిపల్ ఎన్నికల వేళ అసలు కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డి దుమ్మెత్తిపోస్తున్న తరుణంలోనే ఫిరాయింపు ఎమ్మెల్యేకు క్లీన్ చిట్ ఇవ్వడం స్పీకర్ పదవికున్న గౌరవాన్ని దెబ్బతీయడమే. పంచాయతీ ఎన్నికల్లో తగిలిన ఘోరమైన ఎదురుదెబ్బతో కోలుకోని కాంగ్రెస్ పార్టీ బైఎలక్షన్స్ అంటే భయపడుతోందని అర్థమైపోయింది. మున్సిపల్ ఎన్నికల్లోనూ ముఖ్యమంత్రి వైఫల్యాలు, మోసాలపై పట్టణ ప్రజల్లో పెద్దఎత్తున వెల్లువెత్తుతున్న ఆగ్రహాన్ని చూసి రేవంత్ సర్కారు వణికిపోతోందని తేలిపోయింది. పార్టీ ఫిరాయింపుల సూత్రధారి ఢిల్లీకి పంపే మూటలకు ఆశపడి మౌనం వహిస్తున్న రాహుల్ గాంధీకి ఇకనుంచి రాజ్యాంగాన్ని పట్టుకుని తిరిగే నైతిక హక్కు లేదు. పట్టపగలే పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ ఫిరాయించినా ఒక్కరిపై కూడా చర్య తీసుకోకుండా సీఎం నడిపిస్తున్న ఈ వికృత రాజకీయ క్రీడకు ప్రజాక్షేత్రంలోనే గుణపాఠం తప్పదని పేర్కొన్నారు.

# రైతులందరూ ఏకమై రేవంత్ రెడ్డి వీపు పగలగొట్టడం ఖాయం : హరీష్ రావు



వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికి 700 రోజులు గడుస్తున్నా ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. ప్రజలను మోసం చేసిన మీరు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు..? అని కాంగ్రెస్ పార్టీని, సీఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పటాన్‌చెరువు నియోజకవర్గంలోని గడ్డపోతారం, గుమ్మడిదల మున్సిపాలిటీలలో హరీష్ రావు పర్యటించారు. ఈ సందర్భంగా గుమ్మడిదలలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీష్ రావు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి ప్రజలను ఓటు అడిగే నైతిక అర్హత లేదు. మహిళలకు మహాలక్ష్మి కింద రూ. 2500 రాలేదు, రైతులకు రూ. 15 వేల రైతు భరోసా రాలేదు. వృద్ధులకు రూ. 4000 పెన్షన్ రాలేదు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ లేదు. నిరుద్యోగులకు మొదటి ఏడాదిలో ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు రాలేదని మండిపడ్డారు. ప్రజలను మోసం చేసిన మీరు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారు..?అని ప్రశ్నించారు.ఫిబ్రవరి నెల వచ్చినా ఇప్పటికీ రైతుబంధు డబ్బులు వేయలేదు. కేసీఆర్ ఉన్నప్పుడు డిసెంబర్ నెలలోనే రైతుబంధు పడేది.ఇప్పుడు నారు పోసుడు అయిపోయింది, దుక్కి దున్నుడు అయిపోయింది, కలుపు తీయడం అయిపోయింది.. ఇప్పుడు యూరియా చల్లుతున్నారు. ఇంకెప్పుడు రైతుబంధు ఇస్తావు రేవంత్ రెడ్డి.కరోనా కష్టకాలంలో కూడా ఆపకుండా 11 సార్లు రైతుబంధు ఇచ్చి రూ. 82,000 కోట్లు రైతుల ఖాతాల్లో వేసిన ఏకైక నాయకుడు కేసీఆర్.మున్సిపాలిటీల్లో రైతులు ఉండరని, వాళ్లకు రైతుబంధు వేయకపోయినా నడుస్తుందని రేవంత్ రెడ్డి భ్రమలో ఉన్నాడు.సగం మున్సిపాలిటీల్లో ఉన్నది రైతులే. ఈ మున్సిపల్ ఎన్నికల్లో రైతులందరూ ఏకమై రేవంత్ రెడ్డి వీపు పగలగొట్టడం ఖాయమన్నారు.ఏ సబ్‌స్టేషన్‌కు వెళ్దామో రండి.. అవ్వాతాతలకు రూ. 4000 పెన్షన్ ఇవ్వకపోగా, ఉన్న పెన్షన్లలో 2 లక్షల మందికి కోత పెట్టారని హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.నేను కాంగ్రెస్ నాయకులకు సవాల్ చేస్తున్నా.. ఏ సబ్‌స్టేషన్‌కు వెళ్దామో రండి. 24 గంటల కరెంటు వస్తుందా చూద్దాం.. కనీసం 12 గంటల కరెంటు కూడా రైతులకు ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి మున్సిపల్ ఎన్నికల్లో 30 శాతం కూడా అమలు చేయలేదు. దళిత బంధు మూలనబడ్డది. గొర్రెల పంపిణీ జాడ లేదు. ఇచ్చిన ఒక్క పథకం ఫ్రీ బస్సు.. అది కూడా తుస్సుమంది. మగోళ్లకు డబుల్ టికెట్ రేట్లు పెట్టారని హరీష్ రావు ఆరోపించారు.

# టీజీ-ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు అనుమతులు

**అదనపు కలెక్టర్ శ్రీను.**

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి:-**



టీజీ-ఐపాస్ ద్వారా పరిశ్రమ ల స్థాపనకు నిబంధనల మేర కు అనుమతులు జారీ చేయా లని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను తెలిపారు. బుధ వారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో జిల్లా పెట్టు బడుల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ శ్రీను నిర్వహించారు. ఈ సమావేశంలో టీజీ-ఐపాస్ కింద పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులు, వివిధ శాఖల వద్ద ఉన్న దరఖాస్తులకు అనుమతు లను పరిశీలించి సకాలంలో ఆమోదించాలన్నారు. టీ-ప్రైడ్ కింద ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల కేటగిరి అభ్య ర్థులకు 50 పరిశ్రమలకు దరఖాస్తులు చేసుకోగా 36 యూనిట్లకు సబ్సిడీ మంజూ రు చేశామని తెలిపారు. అదే విధంగా జిల్లా కమిటీ డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ సంబంధిత శాఖల అధికా రులతో సమావేశం నిర్వ హించారు. ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కల్పనలో నిరుద్యోగులకు డిజిల్ ఎంప్లాయి మెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలం గాణ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ తకు ని రంతర ఉపాధి అవ కాశాలను కల్పించేందుకు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ ఎక్స్ఛేం జ్ ఆఫ్ తెలంగాణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో ఉన్న ఐటీఐ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాసైన విద్యార్థు ల వివరాలను డీఈఈటీలో నమోదయ్యే లా చూడాలన్నారు. ఈ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పిం చాలని అధికారులకు సూచిం చారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల జనరల్ మేనేజర్ రామ లింగేశ్వర్ గౌడ్, పి.నర సింహ రావు ఐ.పి.ఓ., తెలం గాణ స్టేట్ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ మేనేజర్ నవీన్, కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి, ఆర్టీవో మేఘా గాంధీ, ఉద్యా న శాఖ అధికారి సాయి బాబా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధి కారి తదితరులు పాల్గొన్నారు.

## నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి:-**



ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా ఓటు వేయాలని,శాంతి భద్రత ల పరిరక్షణ కోసమే పోలీస్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు అదనపు ఎస్పీ రియాజ్ అన్నారు.జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నారా యణపేట జిల్లా కేంద్రంలో జిల్లా పోలీసులు, టి ఎస్ ఎస్ పి బెటాలియన్ల పోలీసులతో కలిసి భారీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ఎస్పీ కార్యాల యం నుండి ప్రారంభమై ఓల్డ్ బస్టాండ్ నుండి మెయిన్ చౌక్, సరబ్ బజార్, పల్లా హనుమాన్ టెంపుల్, జంగిడి గడ్డ, మసుమల్లి దర్గా, అంబా భవాని టెంపుల్, మహంకాళి టెంపుల్, ఓల్డ్ బస్టాండ్ సత్య నారాయణ చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు, ఎన్నికల సమయంలో ఎవరూ చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయభ్రాంతులకు గురికా కుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలని కోరారు. ఎన్నికల సమయంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజల్లో నమ్మ కం, భద్రతా భావం పెరుగు తుందని, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని అదనపు ఎస్పీ స్పష్టం చేశారు. ఈ ఫ్లగ్ మార్చ్ లో సి ఐ శివ శంకర్, ఆర్ ఐ లు నరసింహ, విజయ్ భాస్కర్, ఎస్ఐ లు నరేష్, వెంకటేశ్వర్లు, రాముడు, కృష్ణ చైతన్య, రాజు, గాయత్రి, శిరీష జిల్లా పోలీసులు,టి ఎస్ ఎస్ పి బెటాలియన్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం బిజెపిని గెలిపించండి

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి:-**



అభివృద్ధి కోసం నారాయ ణపేట మున్సిపాలిటీలో బీజేపీని గెలిపించాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పూటకో పార్టీ మారే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని వారి మాటలు నమ్మొద్దని అన్నారు. హామీలు ఎగ్గొట్టి మాట తప్పిన కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరారు. నారాయణపేట మున్సిపా లిటీలోనీ 9 వ వార్డు బిజెపి అభ్యర్థి బి.కృష్ణ తరపున ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపొందాలని కాంగ్రెస్ నాయకులు మితిమీ రిన హామీలు ఇస్తు న్నారని వారి మాయ మాట లు నమ్మొద్దని కోరారు. కాంగ్రె స్ అధికా రంలో కి వచ్చి రెండున్నరేళ్లు కావచ్చిన మున్సిపాలిటీల అభివృద్ధికి నయా పైసా నిధులు కేటా యించలేదని విమర్శించా రు.కానీ ఎన్నికలు రావడం తోమంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు వందల కోట్ల నిధు లతో పట్టణాల అభివృద్ధి చేస్తామని జూటా మాటలు మాట్లాడు తున్నారని అన్నారు.చిత్త శుద్ధి ఉంటే ఈ రెండున్నర ఏళ్లలో నారా యణపేట పట్టణంలో చెందిన ఒక్క అభివృద్ధి పని చూపిం చాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ ప్రశంసాపత్రం అందుకున్న గపూర్

**రామసముద్రం, పిబ్రవరి4, మన సాక్షి**



అన్నమయ్య జిల్లా మదనపల్లి ఎన్వీఆర్ కళ్యాణ మండపం వద్ద పంచాయతీ రాజ్ ఓఎస్డి పిడిఓలతో డిప్యూటీ ఎంపీడీవో, డిఎల్డిఓ,డిఎల్పిఓ, డిపిఓ లతో బుధవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసమావేశంలో హౌస్ టాక్స్ కలెక్షన్ పారిశుధ్యం పై సమావేశం మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఇంటి పన్ను వసూళ్లలో రామసముద్రం మండలం జిల్లాలోనే రెండవ స్థానంలో నిలవడంతో పంచాయతీరాజ్ కమిషనర్ రామసముద్రం మండలం డిప్యూటీ ఎంపీడీవో గపూర్ కి ఉత్తమ డిప్యూటీ ఎంపీడీవోగా కమిషనర్ కృష్ణ తేజ్ చేతులు మీదుగా అవార్డు అందుకున్నారు. డిప్యూటీ ఎంపిడిఓ గపూర్ మాట్లాడుతూ పంచాయతీ రాజ్ కమిషనర్ చేతులు మీదుగా అవార్డు తీసుకోవడం చాలా ఆనంధంగా ఉందన్నారు. నాకు ఈ అవార్డు రావడానికి సచివాలయ సిబ్బంది చాలా కష్టపడ్డారని వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

## జోనల్ కమిషనర్‌తో ఎమ్మెల్యే గాంధీ సమావేశం



**శేరిలింగంపల్లి 04 ఫిబ్రవరి మన సాక్షి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన అభివృద్ధి పనులపై శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే తో జోనల్ కార్యాలయంలో ఎమ్మెల్యే గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కోరారు. అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు సకాలంలో మంజూరు అయ్యేలా చూడాలని, పనుల్లో వేగం పెంచాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాలని జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు.అదేవిధంగా రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, చెరువుల సుందరీకరణ, చెరువుల్లో పేరుకుపోయిన గుర్రపు డెక్క తొలగింపు, పార్కుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ స్పష్టం చేశారు.దీనిపై జోనల్ కమిషనర్ హేమంత్ బోర్ఖడే సానుకూలంగా స్పందిస్తూ, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆర్థిక చేయూత



**వెల్దండ ఫిబ్రవరి 04 మన సాక్షి:**

వెల్దండ మండలంలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాలే పెద్ద జంగయ్య అనారోగ్యంతో మరణించారు. కాగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతుని కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయంగా రూ. 3 వేలు, గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య రూ. 2 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ కాలే లక్ష్మమ్మ వెంకటయ్య, కానీ తిరుపతయ్య, మల్లయ్య, తిరుపతి, శ్రీశైలం, జంగయ్య, విజేందర్, సురేష్, శంకర్, రామస్వామి, జంగయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల బరిలో అత్త, కోడలు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి :-**



నారాయణపేట మున్సిపల్ ఎన్నికల బరిలో అత్తా కోడలు నిలిచారు. 17వ వార్డు నుండి బిజెపి అభ్యర్థిగా అత్త కల్పన రాఘవేంద్ర గౌడ్ పోటీలో ఉండగా, 20వ వార్డు నుండి కోడలు శ్వేత వెంకటేష్ గౌడ్ కాంగ్రెస్ నుండి కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. పేట మున్సిపల్ ఎన్నికల బ రిలో మొట్ట మొదటిసారిగా అత్తా కోడలు పోటీ చేస్తున్నారు. అత్త ఒక పార్టీ నుండి కోడలు ఒక పార్టీ నుండి పక్క పక్క వార్డులలో బరిలో నిలవడం పేట పట్టణంలో చర్చనీయాంశమైంది.

## షబ్ -ఏ -బారత్ అంటే .... క్షమాపణ రాత్రి...!



**కంగ్టి, ఫిబ్రవరి 04, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా ప్రతి ముస్లిం సోదరులు మొహమ్మద్ ప్రవక్త చెప్పిన మాటలు నడవాలని ఇమామ్ నయ్యర్ అజాం అన్నారు. మంగళవారం రాత్రి మండల కేంద్రమైన కంగ్టి, తడ్కల్ దెగుల్ వాడి గ్రామాల్లోని మస్జిద్ లలో ముస్లింలు ఎంతో పవిత్రంగా భావించే షబ్-ఎ-బరాత్ (క్షమాపణ రాత్రి) భక్తులు తమ పాపాలకు ప్రాయశ్చిత్తం చేసుకుంటూ, అల్లాహ్ క్షమాపణ కోరుకుంటారని ఇమామ్ నయ్యర్ అజాం పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే ఏడాది కాలంలో ప్రతి వ్యక్తి యొక్క అదృష్టం, ఆయుష్షు,జీవనోపాధి (రిజ్క్) ఈ రాత్రే నిర్ణయించబడుతుందని ముస్లింలు నమ్ముతారు. మసీదులలో,ఇళ్లలో రాత్రంతా మేల్కొని నవాఫిల్ నమాజులు చేస్తారన్నారు.పవిత్ర గ్రంథం ఖురాన్లో సూచించబడిన ప్రతిరోజు ఐదు సార్లు నమాజ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు.ఈ నెల నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతుందని చెప్పారు. తప్పనిసలుగా ప్రతి ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు ఉండాలని కోరారు.

## ఘనంగా జాతీయ బాలిక దినోత్సవం

**ఖమ్మం, ఫిబ్రవరి 04.మన సాక్షి:-**



జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా ఖమ్మం ఐ డి ఓ సి కలెక్టరేట్‌లో స్త్రీ, శిశు, దివ్యాంగ, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి డా. వేల్పుల విజేత నేతృత్వంలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ హాజరై, బాలికల హక్కులు, రక్షణ, సాధికారతపై అద్భుతమైన సందేశాన్ని అందించారు. చిల్డ్రన్స్ హోమ్, బాలల సదనం నుంచి వచ్చిన చిన్నారులు వెల్‌కమ్ డాన్స్‌తో ముఖ్య అతిథులను ఘనంగా స్వాగతించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. కే.జీ.బీ.వి విద్యార్థినులు “గుడ్ టచ్, బ్యాడ్ టచ్” అంశంపై ప్రదర్శించిన అవగాహన స్కిట్ అందరినీ ఆకట్టుకుని, ఆలోచింపజేసింది. అంగన్‌వాడీ చిన్నారులు నిర్వహించిన వెల్ బేబీ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పాటలు, ఆటలు, జిల్లాలు, రాష్ట్రాల పేర్లు, అధికారుల పేర్లు చెప్పుతూ తమ ప్రతిభను ప్రదర్శించిన విధానం అందరినీ మంత్రముగ్ధులను చేసింది.

## ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

**శివంపేట ఫిబ్రవరి 4 మన సాక్షి**



పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నామని టిక్యా దేవమ్మ గూడెం తాండ లకావత్ తేజస్విని రాజేందర్ నాయక్ అన్నారు. శివంపేట మండలంలోని టిక్య దేవమ్మ గూడెం తాండ పంచాయతీ లో ఉన్న. టీక్యా తండాలో పరాహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ లకావత్ తేజస్విని రాజేందర్ నాయక్ మాట్లాడుతూ అందరి సహకారంతో పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ. లకావత్ రాజేందర్ నాయక్. ఉన్నారు

## నాయి బ్రాహ్మణులకు అండగా ఉంటా

**శేరిలింగంపల్లి 04 ఫిబ్రవరి మన సాక్షి**



శేరిలింగంపల్లి మండల నాయి బ్రాహ్మణుల సమస్యలపై కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ వార్డు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయి బ్రాహ్మణుల సమస్యలకు స్పందించిన కార్పొరేటర్ గోపీనగర్‌లో తన స్వంత ఖర్చులతో నిర్మించిన వారి కోరిక మేరకు గోపినగర్ లో కార్పొరేటర్ రాగం సొంత ఖర్చులతో స్లాబ్, ప్రహరీ గోడతో నిర్మించిన స్థలాన్ని నాయి బ్రాహ్మణల సంఘం వారికీ రాగం నాగేందర్ యాదవ్ కేటాయించారు. స్థలాన్ని కేటాయించినందుకు నాయి బ్రాహ్మణులు కార్పొరేటర్కి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో డివిజన్ అభివృద్ధిలో భాగంగా నిర్ణయం తీసుకున్నట్లు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు సాయన్న, ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, ఉపాధ్యక్షులు పరుశురాం, కోశాధికారి శేఖర్, గౌరవ అధ్యక్షులు భాస్కర్, మైలారం సురేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యం, ప్రచార కార్యదర్శి బాల్ రాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగదీష్, కార్యవర్గ సభ్యులు రాజు, వెంకటేష్, రమేష్, ఈశ్వర్, రాజు, మచ్చేందర్, శ్రీనివాస్, మాణిక్యం, అనిల్, మహేందర్, దేవేందర్, విజయ్, ఆవిర్ రామ్, వెంకటేష్, రాజు కమిటీ సభ్యులు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**కంగ్టి, ఫిబ్రవరి 04, మన సాక్షి :-**



సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలం భోర్గి క్రాస్ రోడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వివరాలు తుకారం తండాకు చెందిన శేషు (42) బైక్ పై వెళుతున్న సమయంలో ఎదురించి మేకలు అడ్డం రావడంతో అదుపుతప్పి కింద పడిపోవడంతో గాయాలయ్యాయి. తడ్కల్ నుంచి కంగ్టి కి వస్తున్న ఎస్ఐ దుర్గారెడ్డి గాయపడ్డ వ్యక్తికి 108 అంబులెన్స్ వేసి మానవత్వం చాటుకున్నారు.నారాయణఖేడ్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినట్లు ఎస్ఐ తెలిపారు.

# కార్పొరేటర్ టికెట్ సుధాకర్ గౌడ్, మాధవరెడ్డిలకే ఇవ్వాలని తీర్మానం

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి4, మనసాక్షి :**

గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో మైలార్ దేవ్ పల్లి, కాటేదన్ డివిజనులకు సంబంధించిన కార్పొరేటర్ టికెట్ ను బీసీ నేత, సీనియర్ నాయకుడు సుధాకర్ గౌడ్ కేటాయించి తమ బస్తీ నేతలకు ఈసారి ఒక్క అవకాశం కల్పించాలని పలువురు నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు విజ్ఞప్తి చేశారు. బుధవారం అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని నేతాజీ నగర్ లో బుద్వేల్ రైల్వే స్టేషన్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్ నగర్, నేతాజీ నగర్ కు చెందిన నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో సీనియర్ నేత సుధాకర్ గౌడ్ కానీ మాధవరెడ్డిలకు టికెట్ కేటాయించేలా ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలని ముర్తకంఠంతో సుమారు 150 మంది బస్తి పెద్దలు తీర్మాణించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తమ కాలనీల అభివృద్ధి కోసం ఈసారి కార్పొరేటర్ టికెట్ ను బీసీ రిజర్వేషన్ ప్రకారం సుధాకర్ గౌడ్, జనరల్ రిజర్వేషన్ ప్రకారం మాధవ రెడ్డి లకు కేటాయించాలని తీర్మానం చేసుకోవడం జరిగిందని తెలిపారు. 25 ఏళ్లుగా ఎమ్మెల్యే అడుగుజాడల్లో నడుస్తూ ఆయన నాయకత్వంలో పని చేస్తున్నా నాయకులు సుధాకర్ గౌడ్, మాధవరెడ్డిలకు ఈ సారి తప్పకుండా టికెట్ వస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు. ఏ ఎన్నికలు వచ్చిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు మా కాలనీలు అండగా నిలుస్తున్నాయని ఈసారి ఎమ్మెల్యే ఆశీర్వదించి తమ బస్తి వారికే టికెట్ కేటాయించేలా కృషి చేయాలని కోరారు. సుధాకర్ గౌడ్, మాధవరెడ్డి లకు ఎవరికి టికెట్ ఇచ్చినా కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకొని తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, మాధవరెడ్డి, సుధారర్ గౌడ్, కుమార్ యాదవ్, దత్తు, కరుణాకర్ గౌడ్, డా.కృష్ణ డా. మురళిజైపాల్, గణేష్ గౌడ్, నారాయణ, శివ, స్వామి గౌడ్, తిరుమల వెంకటేష్ గౌడ్, సురేష్ సాగర్, వెంకటేష్, శేఖర్, చిరంజీవి, ప్రభాకర్ గౌడ్, శ్రీనివాస్, గోపి, ఎల్లప్పు, యాదిరెడ్డి, బిమేష్ రెడ్డి, మన్నెంరెడ్డి, మల్లేష్, అంజయ్య. శ్రీకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



## మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష



**రామసముద్రం జనవరి 4 మన సాక్షి**

అన్నమయ్య జిల్లా పవిత్ర పుణ్యక్షేత్రం హత్యరాల శ్రీశ్రీశ్రీ కామాక్షి త్రేతేశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు గొప్ప అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేయాలని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు సబ్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై బ్రహ్మోత్సవాలపై అధికారులకు పలు సలహాలు సూచనలు చమర్తి జగన్ మోహన్ రాజు చేశారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని,క్యూలైన్లో భక్తులకు సరఫరాతో పాటు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు. అనంతరం ఆయన సబ్ కలెక్టర్ మరియు ఏఎస్పీ ల తో కలిసి హత్యరాల నందు పర్యటిస్తూ బహుద నది,దేవస్థానం మరియు ఆలయ పరిసరాలను జగన్ మోహన్ రాజు పరిశీలించారు.

## టిడిపి సీనియర్ నేత మామిడి శ్రీనివాసులు మృతి

### నివాళులు అర్పించిన చమర్తి జగన్ మోహన్ రాజు

**రామసముద్రం పిబ్రవరి 4 మన సాక్షి**



అంకితభావంతో తెలుగుదేశం పార్టీకి సేవలు అందించిన పార్టీ సీనియర్ నాయంకులు. ఏడుసార్ల మండల పార్టీ అధ్యక్షుడిగా సేవలందించిన నాయకుడిని కోల్పోవడం పార్టీకి తీరని లోటు అని నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. బుధవారం ఒంటిమిట్ట నందు పర్యటిస్తూ మామిడి శ్రీనివాసులు పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు పార్టీ ముఖ్య నాయకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి జనార్ధనస్వామి ఆలయంలో ఘనంగా శయనోత్సవం



**రామసముద్రం పిబ్రవరి 4 మన సాక్షి**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండల కేంద్రంలో బజారు వీధిలో కొలువైన శ్రీ లక్ష్మి జనార్ధన స్వామి ఆలయంలో బుధవారం శయనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు పార్ధ సారథి బటర్, కులశేఖర్ ఉదయం సుప్రభాత సేవతో స్వామి వారిని మేలుకొలిపి ఆలయ శుద్ధి చేసి స్వామి వారికి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని భక్తి శ్రద్ధలతో మొక్కులు చెల్లించారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు స్వామి వారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాధాలు అందజేశారు.

## కళాకారుల సంక్షేమమే ద్యేయం



**మదనపల్లి, ఫిబ్రవరి 4, మన సాక్షి :**

కళాకారుల సంక్షేమమే ధ్యేయమని పీలేరుకు చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర నాట్య కళా మండలి ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ కత్తి రామలింగారెడ్డి అన్నారు. పీలేరులో బుధవారం జరిగిన సమావేశంలో అయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి కళాకారులు సభ్యత్వ నమోదు గుర్తింపు కార్డులు పంపిణీ ప్రమాద భద్రత సహాయ సహకారం కులమతాలకతీతంగా కళాకారులను ఏర్పాటు చేస్తున్నామన్నారు.వారికి శిక్షణ ఇప్పించడం ట్రస్టు ప్రధాన లక్ష్యమని కళావృత్తిని నమ్ముకున్న వారికి ప్రభుత్వము నుండి రుణసదుపాయాలు తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణయ్య విశ్రాంత ఉపాధ్యాయులు, రామ్మోహన్, ఎర్రయ్య నాయుడు, గాలి చంద్రయ్య, కొప్పుల చంద్ర జయం కృష్ణయ్య, రెడ్డప్ప, వెంకటనాగ తదితరులు పాల్గొన్నారు.

## 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

**శేరిలింగంపల్లి 04 ఫిబ్రవరి మన సాక్షి**



మియాపూర్ పరిధిలోని ముజఫర్ అహ్మద్ నగర్ తాంద్ర రామచంద్రయ్య స్మారక భవనం ఏ.ఐ.సి.టి.యు కార్యాలయంలో అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న సమ్మెను విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం– 2025, విబి జి–రామ్ జీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించాలని అన్నారు. కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికవర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు పర్వతాలు, ఏ.ఐ.సి.టి.యు రాష్ట్ర అధ్యక్షుడు తుడుం అనిల్ కుమార్, సిఐటి యు నాయకుడు కొంగరి కృష్ణ, ఏఐటియుసి నాయకుడు చందు యాదవ్, ఏఐసిటియు గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్ర దానయ్య, టి ఆర్ ఎస్ కె.వి నాయకుడు వంశీకృష్ణ , సిఐటియు నాయకుడు వరుణ్ , ఏఐసిటియు నాయకుడు జి.శి వాని, కన్నా శ్రీనివాస్ , తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ శిబిరాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



**రామసముద్రం పిబ్రవరి 4 మన సాక్షి**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని ఊలపాడు గ్రామ పంచాయతీ లోని దిన్ని పల్లె ఎంపిపి పాఠశాల లో బుధవారం నిర్వహించిన ఆధార్ ప్రత్యేక శిబిరం ను ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, ఎంపిడిఓ 1 అన్న పూర్ణ దేవి సందర్శించారు. ఈ సందర్భంగా శిబిరంలో జరుగుతున్న ఆధార్ బయో మెట్రిక్ అఫ్ డేట్ ప్రక్రియలను సమీక్షించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లతీఫ్ ఖాన్, ఎంపిడిఓ 1 అన్న పూర్ణ దేవి, డిజిటల్ అసిస్టెంట్ మురళి ఉపాధ్యాయులు,ప్రజలు విద్యా ర్తులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర్ ను అభివృద్ధి చేయడమే నా బాధ్యత

### రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్ ఫిబ్రవరి 4, మనసాక్షి :**



మైలార్ దేవ్ పల్లి, కాటేదాన్ డివిజన్ లోని సమస్యలను పరిష్కరించడమే తమ ప్రధాన లక్ష్యమని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు. బుధవారం కాటేదాన్ డివిజన్లోని నేతాజీ నగర్, వెంకటేశ్వర కాలనీ, శ్రీరామ్ నగర్ లో వివిధ శాఖల అధికారులు, స్థానిక నేతలతో కలిసి క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా బస్తీలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. పలువురు స్థానికులు డ్రైనేజీ, సిసి రోడ్డు, వీధిలైట్ల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్థానికులు తెలిపిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. అనంతరం నేతాజీ నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, వాటర్ వర్క్స్ ఏఈలు, డివిజన్ అధ్యక్షులు ధనంజయ్, మాజీ కౌన్సిలర్ కృష్ణ గౌడ్, మాధవరెడ్డి, సుధాకర్ గౌడ్, దత్తు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా పంచాదశ వార్షిక మహోత్సవాలు

**శేరిలింగంపల్లి 04 ఫిబ్రవరి మన సాక్షి**



హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని మైత్రి నగర్‌లో గల శ్రీ శ్రీ శ్రీ అలివేలుమంగా గోదా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో పంచాదశ (15వ) వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య తిరుకల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహోత్సవానికి ఎమ్మెల్యే గాంధీ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూశ్రీ వెంకటేశ్వర స్వామి వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా, భక్తిశ్రద్ధల మధ్య నిర్వహించబడింది. స్వామి వారి కృపా కటాక్షాలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని, స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, రాధాకృష్ణ, సుబ్రమణ్యం, రామచంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. అలాగే పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి,రాధాకృష్ణ, సుబ్రమణ్యం, రామచంద్రారెడ్డి, కృష్ణ రెడ్డి, సుబ్బారావు, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి , భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణ యువజన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

**మేడ్చల్ మల్కాజిగిరి ఫిబ్రవరి 4 మనసాక్షి**



బ్రాహ్మణ యువజన మహాసభ పోస్టర్ ఆవిష్కరణ బ్రాహ్మణ సేవా వాహిని యూత్ విభాగం ఆధ్వర్యంలో మల్కాజ్గిరిలోని పద్మావతి ఫంక్షన్ హాల్లో ఈనెల 8 ఆదివారం నిర్వహించనున్న బ్రాహ్మణ యువజన మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను హనుమాన్‌పేటలోని బ్రాహ్మణ సేవా వాహిని కార్యాలయంలో కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర అధ్యక్షులు రఘు కిరణాచార్యులు మాట్లాడుతూ బ్రాహ్మణ యువత ముందుకు వచ్చి ధర్మం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ మహాసభకు గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో యువతీ యువకులు హాజరుకానున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారామశాస్త్రి, సందీప్ శర్మ, మధుసూదన్, జగన్నాథ్ దేశ్పాండే, ఉమా, ప్రభా, పావని, లక్ష్మీనరసింహాంబ, వసుంధర, కళ్యాణి, కమిటీ సభ్యులుతదితరులు పాల్గొన్నారు.

## జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ


### మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదేళ్ల విద్యాసాగర్

**మదనపల్లి, ఫిబ్రవరి 4, మన సాక్షి :**



ప్రస్తుత పోటీ ప్రపంచంలో వ్యక్తిగత జీవనశైలి, దుస్తుల శుభ్రత, వ్యక్తిత్వ ప్రదర్శన ఎంతో కీలకంగా మారిందని మదనపల్లి టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదేళ్ల విద్యాసాగర్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పదిమందిలో ప్రత్యేకంగా కనిపించాలనే ఆశ, సొగసైన దుస్తులు ధరించి ఆకర్షణీయంగా ఉండాలనే కోరిక నేటి యువత, విద్యార్థులు, పిల్లలు, పెద్దలు, మహిళలతో పాటు ప్రతి వర్గంలో పెరుగుతోందని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో మదనపల్లి రజక సంఘం నాయకులు నాగరాజు, సాయి శంకర్ కొత్తగా అంగళ్లు మిట్స్ యూనివర్సిటీ ఎదురుగా ఏర్పాటు చేసిన అత్యాధునిక సాయి శిల్ప లాండ్రీ సర్వీస్ సెంటర్‌ను నాదేళ్ల విద్యాసాగర్ ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ ల్యాండ్రీ సేవలను అందరూ వినియోగించుకోవాలని కోరారు. నేటి రోజుల్లో లాండ్రీ సేవలకు కూడా డిమాండ్ పెరిగిందన్నారు. విలువైన సమయం ఆదా అవుతుందన్నారు. ఈ ప్రారంభోత్సవంలో మిట్స్ యూనివర్సిటీ ప్రో చాన్స్ లర్ నాదేళ్ల ద్వారకనాథ్, గోల్డన్ వ్యాలీ విద్యా సంస్థల అధినేత ఎన్వి. రమణారెడ్డి, టిడిపి అన్నమయ్య జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పి. సురేంద్ర యాదవ్, రజక సంఘం కీలక నాయకులు నాగయ్య, శ్రీరామ రజక సంఘం అధ్యక్షులు కెవి రమణ, ఎ. శ్రీనివాసులు, వెంకటలక్ష్మితో పాటు మదనపల్లి, తంబళ్లపల్లి నియోజక వర్గ నాయకులు పాల్గొన్నారు.

## విలువలతో కూడిన విద్యే అపోలో లక్ష్యం




**మదనపల్లి, ఫిబ్రవరి 4, మన సాక్షి:**

అపోలో వ్యవస్థాపకులు డాక్టర్ ప్రతాప్ సి రెడ్డి సేవా విజన్‌ను స్మరించుకుంటూ చిత్తూరు మురకంబట్టులోని అపోలో నాలెడ్జ్ సిటీలో రెండవ రోజు బుధవారం ఫౌండర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఫౌండర్స్ డే కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం పీసీఆర్‌కేసీ ఆడిటోరియంలో ఆడియో––విజువల్ ఇనాగ్యురేషన్ నిర్వహించగా, అనంతరం అడ్మిన్ బ్లాక్ ముందు 'విష్ ట్రీ కాంపిటీషన్' ప్రారంభించారు. అలాగే స్థానిక మురకంబట్టులోని ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు అవసరమైన సామగ్రిని, విద్యార్థులకు పుస్తకాలను రిజిస్టార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్ తో కలసి అందజేశారు. మధ్యాహ్నం డా. పీసీఆర్‌కేసీ ఆడిటోరియంలో ఇంక్యుబేషన్ సెంటర్‌ను విసి డాక్టర్ హెచ్. వినోద్ భట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైస్ చాన్సలర్ డాక్టర్ హెచ్. వినద్ భట్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... అపోలో యూనివర్సిటీ కేవలం డిగ్రీలకే పరిమితం కాకుండా విలువలు, రీసెర్చ్ మైండ్‌సెట్, సామాజిక బాధ్యతను కూడా అందిస్తోందని తెలిపారు. అపోలో ఫౌండర్ డాక్టర్ ప్రతాప్ సి. రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. పోతరాజు, యూనిట్ హెడ్ ఎస్. బాలరాజ్, డీన్ డాక్టర్ ఆల్ఫ్రెడ్ జె. అగస్టిన్, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ జయంతి, డీన్ లు ప్రొఫెసర్ కె. భాస్కర్ రెడ్డి, డాక్టర్ జగదీశన్, ఫౌండర్స్ డే కోఆర్డినేటర్ డాక్టర్ జింటో మాథ్యూ, ఫ్యాకల్టీ కో––ఆర్డినేటర్లు డా. జి.బి. హిమాబిందు, డా. బద్య నాయక్, డా. కవిత ఎస్., మిస్టర్ రికి బెన్నెట్, డా. స్రవణ దీప్తి పాల్గొన్నారు.

# అర్హత లేని వైద్యులు స్కానింగ్ చేస్తే చర్యలు

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి:-**



జిల్లాలో అర్హత లేని వైద్యులు స్కానింగ్ చేస్తే పిసిపి ఎన్ డి టి యాక్ట్ ప్రకారం శిక్షార్హులు అవుతారని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధ్యక్షతన జిల్లాస్థాయి బహుళ సభ్య అప్రా ప్రియేట్ అథారిటీ కమిటీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష సమా వేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ స్కానింగ్ సెంటర్ ను సందర్శించి అన్నీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా వైద్య ఆరో గ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్ కు సూచిం చారు. అర్హత లేని డాక్టర్స్ స్కానింగ్ చేయరాదని, ఒకవేళ చేస్తే జైలు శిక్ష తప్ప దని ఆమె హెచ్చరించారు.

కార్య క్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శైలజ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ప్రతి స్కానింగ్ సెంటర్ లో ప్రతినెలా 10 ఫామ్ ఎఫ్ లను ఆడిట్ చేస్తున్నామని అందులో ప్రతిదీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని ఫామ్ ఎఫ్ ఆన్ లైన్ లో అప్ లోడ్ అయ్యేలా చూస్తున్నామని వివరించారు. ఒకవేళ ఎవరైనా వీటిని ఉల్లంఘిస్తే నోటీ సులు జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు ఎన్ లింగయ్య, ఐఎంఏ ప్రెసిడెంట్ మల్లికార్జున్, సీ. ఐ. శివ శంకర్ పాల్గొన్నారు.

# ఆదర్శ పాఠశాలలలో వార్షికోత్సవ వేడుకలు

**రామసముద్రం పిబ్రవరి 4 మన సాక్షి**




అన్నమయ్య జిల్లా మండలంలోని ఉలపాడు గ్రామ పంచాయతీ దిన్నిపల్లె సమీపంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిధులుగా స్కూల్ చైర్మన్ బాలాజీ, టిడిపి సీనియర్ నాయకులు సీతారామయ్య, గుండ్ల పల్లె శివారెడ్డి స్వామి, మాలమహానాడు అధ్యక్షులు కృష్ణప్ప,హెచ్ ఎం చిట్టి బాబు, ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ చిట్టిబాబు, టిడిపి నాయకులు శ్రీనివాసులు, వాహీద్, సుబ్బు వీరిని ఉపాధ్యాయులు విద్యార్తులు సాధరంగా స్వాగతం పలికారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ వేడుకలను ప్రారంభం చేశారు. పాఠశాల ప్రాంగాణాన్ని పచ్చని తోరణాలు కట్టి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రముఖులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి విజయాలు సాధించాలని సూచించారు. ఇంటర్, పదో తరగతి విద్యార్థులు సమయపాలనతో చదువుతూ మంచి ఉత్తీర్ణత శాతం సాధించాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక వే యంతో చదివి మంచి ఉద్యోగాలతో స్థిరపడి తల్లి దండ్రులకు, విద్యనేర్పిన గురువులకు పేరు ప్రక్యాతలు తీసుకురావాలన్నారు. చెడు అలవాట్ల జోలికి వెళ్ళరాదన్నారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పాఠశాల వార్షికోత్సవం లో పాల్గొన్నా జయసుధ, నాగరాజు,లక్ష్మి, విజయలక్ష్మి,ఇందిరా, హసీనా, హరికృష్ణ, జాబీ, దేవా, నాగ చరిత్, ఉస్మాన్ వల్లి, నిర్మల, వెంకటేష్, ఆనంద్, సుబ్బు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి వ్యవసాయమే జీవనాధారము



**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి :-**

రైతులకు వ్యవసాయమే జీవనాధారం అని జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ లక్ష్మీపతి గౌడ్ అన్నారు. జిల్లా న్యాయ సేవా సంస్థ లీగల్ సర్వీస్ ఆధ్వర్యంలో బుధవారం తిప్రెస్ పల్లి గ్రామము న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సుకు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కే. లక్ష్మీపతి గౌడ్ , అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే. సురేష్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రైతులకు ప్రోత్సాహకాలు, ప్రభుత్వ విధానాల గురించి వివరించారు, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం తగ్గించి సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలి.

# సర్పంచ్, అధికారులకు సన్మానం




**వెల్దండ ఫిబ్రవరి 04 మన సాక్షి:**

వెల్దండ మండల మాదిగల ఐక్యవేదిక నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన దూళ్ళ సామేల్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, తహసీల్దార్ కార్తీక్ కుమార్, ఉప తహసిల్దార్ మహమ్మద్ అలీ లను ఐక్యవేదిక కార్య వర్గ సంబంధించిన జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మంగల్ శెట్టి మల్లేష్, మాజీ జెడ్పిటిసి రాములమ్మ జంగయ్య, మాజీ సర్పంచ్ గుద్దటి.అరుణ ప్రభాకర్, వ్యవస్థాపక అధ్యక్షులు కొయ్యల పుల్లయ్య, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి తక్కల్లపల్లి శేఖర్, మాజీ ప్రధాన కార్యదర్శి తలారి జంగయ్య, కొమ్ము అంజయ్య, పోలే అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా మహిళా శక్తి భవనానికి భూమి పూజ



**వెల్దండ ఫిబ్రవరి 04 మన సాక్షి:**

వెల్దండ మండల కేంద్రంలోని 7వ వార్డులో రూ. 10 లక్షలతో నిర్మిస్తున్న ఇందిరా మహిళా శక్తి భవనానికి గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, స్థానిక పాలకవర్గంతో కలిసి గురువారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా.. రూ. 6 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ బస్నమోని శ్రీను, వార్డు సభ్యులు మసిగుండ్ల వెంకటేష్, గుద్దేటి కిష్టాల్, ముదిగొండ కవితరమేష్, గోసుల కొండయ్య, బాదేపల్లి రమేష్, పిల్లి దేవేందర్,మారేపల్లి శ్రీను, రేవల్లి మానస రాజు, సిర్సనగండ్ల శేఖర్, మల్లేశ్వరి రంగనాథం, వాణి పురుషోత్తం చారి, జంగిలి సునీత ఆనంద్ పాల్గొన్నారు.

# క్యాటరింగ్ కార్మికునికి న్యాయం

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 04 ( మన సాక్షి )**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని రోడమేస్త్రి నగర్ గాజులరామారం నివాసి విట్టల్ అనే కార్మికుడు క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ దగ్గర గత కొన్ని నెలలుగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో విట్టల్ కి రావలసిన 30000/- వేల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా క్యాటరింగ్ ఓనర్ దేవేందర్ నిర్లక్ష్యం వహిస్తూ ఇవ్వాల్సిన 30000/- వేల రూపాయలు ఇవ్వకుండా ఏదో ఒకటి చెప్పి తిరిగి పంపించేవాడు. వచ్చే జీతం డబ్బులు రాకపోయేసరికి ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే మనకు న్యాయం చేస్తారో అని రెస్టారెంట్లలో పనిచేసే క్యాటరింగ్ మిత్రుల ద్వారా తెలుసుకొని బిఆర్టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్యాలయం వద్దకు వెళ్లి జరిగిన అన్యాయం వివరించి చెప్పాడు. స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన క్యాటరింగ్ యజమాని దేవేందర్ దగ్గరికి వెళ్లి అతనికి రావాల్సిన మొత్తం 30000/- వేల రూపాయలు వెంటనే మాట్లాడి, విట్టల్ కు ఇప్పించారు.

# అందోలులో బీసీలపై కాంగ్రేస్ పార్టీ చిన్నచూపు

## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

**అందోలు, ఫిబ్రవరి 04, మనసాక్షి:**




అందోలు–జోగిపేట మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు సరైన ప్రాతినిధ్యం కల్పించకుండా కాంగ్రెస్ మోసం చేసిందని, దానికి మంత్రి దామోదరే కారణమని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. బుధవారం జోగిపేటలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపుతూ ప్రచారం నిర్వహిస్తున్నామని, ప్రజల్లో మంచి స్పందన ఉందన్నారు. ఎన్నికల సందర్భంగా బీసీ నినాదాన్ని తీసుకుంటున్నారని ఆయన ఎద్దేవ చేసారు. ఆందోల్ -- జోగిపేట మున్సిపల్ చైర్మన్ పదవిని బీసీ వర్గాలకు కాకుండా ఓసీ లకు కేటాయించడం విడ్డూరంగా ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను గెలుచుకొని చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను బీసీలకు కెటాయిస్తామని ఆయన ప్రకటించారు. మున్సిపల్ ఎన్నికల్లో అన్ని పార్టీ కులాలకు ప్రాధాన్యత కల్పిస్తూ అభ్యర్థులను ప్రకటించినట్లు తెలిపారు. మంత్రి దామోదర ఆందోల్ నియోజకవర్గంలో బీసీ నాయకత్వం లేకుండా అణచివేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కాంగ్రెస్ నెరవేర్చలేక ఫైఫల్యం చెందిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పేందుకు సిద్ధమయ్యారన్నారు. జోగిపేట మున్సిపల్ పరిశీలకులు నరహరిరెడ్డి, మాజీ ఎంపీపీ రామాగౌడ్, పి.నారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ నాగభూషణం, సీనియర్ నాయకులు డీ. వీరభద్రారావు, మండల పార్టీ అధ్యక్షుడు విజయ్, శివకుమార్, భక్తుల వీరప్ప, నాయకులు పి.శివశేఖర్, వెంకటేశం, ఖాజాపాషలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# బడ్జెట్ పాఠశాలలను కార్పొరేట్ ఫిజులతో చూడొద్దు




**కూకట్పల్లి. ఫిబ్రవరి 4. మన సాక్షి.**

బడ్జెట్ పాఠశాలలను కార్పోరేట్ పాఠశాలలతో పోల్చి చూడవద్దని తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం (ట్రస్మా ) రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ఎన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ట్రస్మా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యవర్గ సమావేశం ఓల్డ్ బోయిన్పల్లి లోని గ్రీన్ వుడ్ పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఫీజు రెగ్యులేషన్ కమిటీని తీసుకురావడంలో తప్పు లేదని కానీ కార్పొరేట్ ఫీజులను పరిగణలోకి తీసుకోవడమే బాధాకరమన్నారు. సామాన్యుల పిల్లలంతా బడ్జెట్ పాఠశాలల్లోనే చదువుతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం గుర్తించాలన్నారు. ఇక్కడి పాఠశాలల్లో ఫీజులు అత్యధికంగా ఉండవని గుర్తు చేశారు. ప్రొఫెషనల్ టాక్స్, ట్రేడ్ టాక్స్ పేరుట ఇబ్బందులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు. సమాచార హక్కు చట్టం పేరుతో, విద్యార్థి సంఘాల పేరుతో, ఇతర సంఘాల పేర్లతో పాఠశాలల నిర్వాహకులను ఇబ్బందులకు గురి చేస్తున్న వారి నుంచి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని విజ్ఞప్తి చేశారు. తమ సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం దృష్టి సారించకపోతే ఆందోళనకు కూడా సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ ను, విద్యా సంస్థలకు సంబంధించిన పూర్తిస్థాయి జీవోలతో రూపొందించిన డైరీ ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం అసోసియేట్ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి, కోశాధికారి శ్రీకాంత్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి బిర్రు ఆంజనేయులు, కోశాధికారి గిరిబాబు, బాలానగర్ మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి, జిల్లాలోని వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు, జిల్లా బాధ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పాఠశాల అభివృద్ధికి కృషి

## ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి



**శివంపేట ఫిబ్రవరి 4 మన సాక్షి**

పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి అన్నారు శివంపేట మండలంలోని ఉసిరిక పల్లి. శివంపేట హనుమాన్ నగర్ ప్రభుత్వ పాఠశాలల పరాహరి గోడ నిర్మాణానికి భూమి పూజ చేసిన అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఉన్నది అని ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు ఎక్కువగా కేటాయించాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ. మాజీ ఎంపీపీ హరికృష్ణ జెడ్పి మాజీ సభ్యులు ఎండి మన్సూర్. మండల పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ నాయకులు కృష్ణారావు శ్రీనివాస్ గౌడ్. నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎస్సీ స్టడీ సర్కిల్ ఫౌండేషన్ కోర్సు శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి:-**

ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూ బ్ నగర్ జిల్లా బ్రాంచ్ లో 5 నెలల ఫౌండేషన్ కోర్సు గ్రూప్–1,2,3, 4 తో పాటుగా బ్యాంకింగ్, ఆర్ ఆర్ బి,ఎస్ ఎస్ సి పోటీ పరీక్షల కోచింగ్ కు గాను దరఖాస్తు గడువును ఈ నెల 22 వరకు పొడిగించి నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి ఖలీల్, స్టడీ సర్కిల్ డైరెక్టర్ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఉమ్మడి మహ బూబ్ నగర్ జిల్లా లో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ అభ్య ర్థులు దీనికి అర్హులని తెలి పారు. అభ్యర్థులు టీఎస్ స్టడీ సర్కిల్. సిఓ. ఇన్ వెబ్సైటు నందు దరఖాస్తు చేసుకోవా లని కోరారు. దరఖాస్తు చేసు కొన్న అభ్యర్థులకు మార్చి 1 న, మహబూబ్ నగర్ జిల్లా కేంద్రం లో ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. శిక్షణ కు ఎంపికైన వారికి 5 నెలలు ఉచిత శిక్షణ తో పాటుగా, హాస్టల్ వసతి. భోజన వసతి, స్టడీ మెటీరీయల్ పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. పూర్తి వివరాలకు టీఎస్ స్టడీ సర్కిల్. సి ఓ. ఇన్ వెబ్ సైట్ నందు నోటిఫికేషన్ చూడగలరని, ఇతర వివరాలకు 8977340006 నెంబరు ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఎంపీడీవోకు సమ్మె నోటీసు

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి :-**



ఉద్యోగ కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 12న అఖిలభారత సార్వత్రిక సమ్మెలో పాల్గొ పాల్గొనబోతున్నట్లు నారాయణపేట మండల ఎంపీడీవో సుదర్శన్ కు బుధవారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుల సంఘం రాష్ట్ర నాయకులు కాశీనాథ్ మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలన్నిటిని మార్చి యజమానులకు అనుకూలంగా తయారు చేశారని, కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడ్ లూ అమలు చేస్తున్నట్లు 2025 నవంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేయడం దారుణమని విమర్శించారు. విబి జి రామ్ జీ బిల్లు తెచ్చి ఉపాధి హామీ పథకం పాతరేస్తున్నారన్నారు. విద్యుత్ సవరణ బిల్లు వెనక్కు తీసుకోవాలన్నారు. డిఇఓ గోవిందా రాజులకు సమ్మె నోటీసు అందజేశారు. మాధవమ్మ, భారతమ్మ, యాదమ్మ లు ఉన్నారు.

# టీ షర్టుల ఆవిష్కరణ

**ధర్మారం , ఫిబ్రవరి, 4, మన సాక్షి,**



ధర్మారం మండలం లోని మేడారం లోని సితార హాస్పిటల్ అడ్మినిస్ట్రేటివ్ సంధినేని మహేష్ సౌజన్యంతో నిర్వహిస్తున్న ధర్మారం ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను మేడారంలోని హెలి ప్యాడ్ గ్రౌండ్లో ధర్మారం మండల ఎస్సై ప్రవీణ్ కుమార్ , ప్రారంభించి, టీ షర్టులను ఆవిష్కరించడం జరిగినది. ఈ సందర్భంగా ఎస్ఐ ప్రవీణ్ కుమార్,మాట్లాడుతూ యువకులు ఆటల పట్ల శ్రద్ధ వహించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. అలాగే టోర్నీ లో నగదు బహుమతి , టీ షర్టు అందజేయడానికి ముందుకు వచ్చిన దాగేటి ప్రవీణ్ ఫౌండేషన్ ఉ సితార యజమాన్యాన్ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేడారం సర్పంచ్ వీర్పాల్,క్రీడాకారులు ,యువకులు లీగ్ నిర్వాహకులు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

**నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 04 మనసాక్షి:-**



నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని జాగ్రత్త చర్యల ను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్పష్టం చేశారు. ఆర్ అండ్ బీ, నేషనల్ హైవే ,పోలీసు శాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ ( ప్రమాదకర ప్రదేశాలు) లో ఇకపై ప్రమా దాలు జరగకుండా రోడ్ సేఫ్టీ ఏర్పాట్లు చేయాలని ఆమె ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో ఏర్పాటు చేసిన రోడ్ సేఫ్టీ సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ కుమార్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ నారాయణపేట నియోజక వర్గ పరిధిలోని ప్రమాదకర ప్రదేశాల్లో అర్ అండ్ బీ అధికారులు, మక్తల్ నియోజకవర్గంలో నేషనల్ హైవే అథారిటీ అధికారులు రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన కార్యాచరణ ప్రణాళిక లు రూపొందించుకొని నెల రోజులలో ఆయా బ్లాక్ స్పాట్ లలో ప్రమాద నివారణనే లక్ష్యంగా సాగాలన్నారు. . ఇకపై నారాయణపేట పట్టణం, మక్తల్, మరికల్ పట్టణాలతో పాటు ఆయా సర్కిల్ లలో రోడ్డు ప్రమాదాలను అరిక ట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలు, ప్రమాద నియంత్రికల ఏర్పాటు కు ఆర్ అండ్ బీ, ఎన్. హెచ్ అధికారుల సహకారం తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు. కోస్గి, మద్దూరు పట్టణాలలో బ్లాక్ స్పాట్స్ ఏమీ లేవని, కానీ సర్కిల్ పరిధిలో కొన్ని ఉన్నాయని అక్కడ కూడా ప్రమాద నివారణకు అవసరమైన అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రియాజ్ హూల్ హోక్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటరమణ, ఆర్టీవో మేఘా గాంధీ, ఆర్టీవో మెంబర్ పోషల్ రాజేష్, డిపో మేనేజర్ లావణ్య, ఎన్ హెచ్ అధికారి, ఆర్ అండ్ బి డీ.ఈ. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపిక

**భీంగల్, ఫిబ్రవరి 04,మన సాక్షి**



ఉమ్మడి నిజామాబాద్ లో నిర్వహించిన అండర్ 16 వాలీబాల్ విభాగంలో ఉమ్మడి నిజామబాద్ జట్టుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామానికి చెందిన విద్యార్థినీ యం,అనన్య రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగింది. విద్యార్థి కమ్మర్పల్లి మండలం లో జరిగె రాష్ట్రస్థాయి ఈ నేల5 నుండి 8 వరకు జారిగే పోటీలలో పాల్గోటుంధి అని పీడీ. భూపతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ని గ్రామ సర్పంచ్ విష్ణు శంకర్ గౌడ్, వీడీసీ అధ్యక్షులు మోర్తాడ్ లింబాద్రి, సభ్యులు మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ స్వామి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించడం జరిగింది.

# విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఉద్యోగి సస్పెండ్

**పెద్దపల్లి, ధర్మారం ,ఫిబ్రవరి-04: మన సాక్షి,**



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న చైన్ మేన్ ఈ. రఘు ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో డిప్యూటీషన్ పై చైన్ మేన్ గా పని చేస్తున్న ఈ. రఘు విధుల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ అనేకసార్లు మెమోలు జారీ చేసినప్పటికీ ఎటువంటి మార్పు లేకుండా జనవరి 13, 2026 నుంచి ఎటువంటి సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం గమనించామని మంథని ఆర్.డి.ఓ.నివేదిక సమర్పించారని అన్నారు. అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించి కమాన్ పూర్ తహసిల్దార్ కార్యాలయం లో చైన్ మేన్ గా పనిచేస్తున్న ఈ. రఘు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన కారణంగా సస్పెండ్ చేస్తున్నట్లు, సస్పెన్షన్ కాలంలో అనుమతి లేకుండా హెడ్ క్వార్టర్ దాటి వెళ్లడానికి వీలు లేదని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# తాగునీటి సమస్య రాకుండా చర్యలు



**నడిగూడెం ఫిబ్రవరి 04, మన సాక్షి:**

గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామని సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. గ్రామంలోని చెలక బజార్ బిసి కాలనీలో తాగునీటి సమస్య ఉందని మహిళలు తెలపడంతో వెంటనే స్పందించిన సర్పంచ్, పాలకవర్గ సభ్యులు బుధవారం పబ్లిక్ ట్యాప్ ను ఏర్పాటు చేసి అక్కడున్న ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా చేశారు. మంచి నీటిని వృధాగా పోనివ్వకుండా హౌస్ నిండిన వెంటనే మూతలు పెట్టాలని ప్రజలను కోరారు. పాలకవర్గ సభ్యులు గ్రామస్తుల సహకారంతో ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎలుగురి నాగరాజు వార్డ్ సభ్యులు దున్న శ్రీకాంత్ కాసాని మాదవి గోపినాథ్ గ్రామస్తులు కాసాని వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# భాస్కర్ రావుకు సీఎం రేవంత్ రెడ్డి స్ట్రాంగ్ వార్నింగ్

**మిర్యాలగూడ ఫిబ్రవరి 4, మన సాక్షి :**



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు నల్లమోతు భాస్కరరావుకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బుధవారం మున్సిపల్ ఎన్నికల తొలి ప్రచార సభను మిర్యాలగూడలో నిర్వహించారు. బహిరంగ సభ వేదికపై నుంచి మాట్లాడుతూ భాస్కరరావుకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. గతంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నెత్తిన పెట్టుకొని మోసి గెలిపిస్తే కెసిఆర్ ఫామ్ హౌస్ కు తాకట్టు పెట్టాడని పేర్కొన్నారు. తనకు ఏమి కాదని జానారెడ్డి, గుత్తా సుఖేందర్ రెడ్డి, రఘువీర్ రెడ్డి అండగా ఉంటారని ధీమా వ్యక్తం చేస్తున్నాడేమో భాస్కరరావు.. కానీ వారంతా నాకు ముందే చెప్పారు.. నక్కజిత్తుల భాస్కరరావు సంగతి చూడమన్నారని వేదికపై నుంచి వార్నింగ్ ఇచ్చారు. మిర్యాలగూడ మున్సిపాలిటీలో కాంగ్రెస్ వార్డు కౌన్సిలర్లకు బెదిరిస్తున్నట్లు తెలిసిందని, కానీ భాస్కరరావుకు ఒళ్ళు చింతపండు అవుతుందని వార్నింగ్ ఇచ్చారు. మేము జానారెడ్డి లాంటి వారిమి కాదని ఒళ్లు చింతపండు చేస్తామని చెప్పారు.

# నేషనల్ షూటింగ్ బాల్ లో శిరీషకు పతకం

**అనంతగిరి ఫిబ్రవరి 04 మన సాక్షి**



అనంతగిరి మండల పరిధిలోని గోండ్రియాల గ్రామానికి చెందిన గార్లపాటి శిరీష జాతీయ స్థాయిలో మెరిసింది.ఢిల్లీలో జరిగిన ఆల్ ఇండియా షూటింగ్ బాల్ ఛాంపియన్ షిప్ లెవల్-2లో ఆమె పతకం సాధించి ప్రతిభ చాటింది.పేద కుటుంబానికి చెందిన శిరీష దేశ రాజధానిలో విజయం సాధించడం పై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.శిరీష విజయం గ్రామానికి గర్వకారణమని స్థానికులు కొనియాడుతున్నారు.

# వి బీ కే లకు వేతనం పెంచాలి

**గరిడేపల్లి ఫిబ్రవరి 4 మనసాక్షి**



గరిడేపల్లి ఈరోజు పొదుపు సంఘాల్లో పనిచేస్తున్న వి బి కే లకు కనీస వేతనం 16000 ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్.కె యాకూబ్ డిమాండ్ చేశారు ఈనెల 12న జరుగుతున్న సార్వత్రిక సమ్మె లో పాల్గొనాలని సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులను కోరడం జరిగినది బ్యాంకులకు గ్రామాల్లో ప్రజలకి అనుసంధానంగా ఉండి సేవ చేస్తూ ప్రతినెల బ్యాంకులు పెట్టిన అప్పుని క్రమ తప్పకుండా వసూలు చేసి పొదుపు సంఘాల్లో అందరినీ ఐక్యమత్యం చేసి ముందుకు నడుస్తున్న బీబీకేలకి ప్రభుత్వమే గుర్తింపు కార్డులు ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని వాహన సౌకర్యం కల్పించాలని కోరారు పీఎఫ్ ఈఎస్ఐ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వీరబాబు కర్ణాకర్ సర్వయ్య సుజాత పద్మ లక్ష్మి వెంకటమ్మ సాలమ్మ విజయలక్ష్మి రాములమ్మ లక్ష్మి నిర్మల కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

**చింతపల్లి. ఫిబ్రవరి 4 మన సాక్షి.**



చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మోడల్ స్కూల్లో చేరేందుకు 20 26 - 27 సంవత్సరానికి గాను ఆన్లైన్ దరఖాస్తులు చేసుకోవాలని స్థానిక ప్రిన్సిపాల్ అమ్ముతు జమల్ అస్త్రబుధవారం. ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరవ తరగతికి 100 సీట్లు ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖాళీ సీట్ల భర్తీ కి ప్రవేశ పరీక్ష ద్వారా విద్యార్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఈనెల ఫిబ్రవరి 28 లో గా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. ఏప్రిల్ 19 పాఠశాల చేరేందుకు ప్రవేశ పరీక్షఉంటుందన్నారు.

# మా గ్రామంలో మురికి కాలువలు మేమే బాగు చేస్తాం

**తుంగతుర్తి మన సాక్షి ఫిబ్రవరి 4.**



తుంగతుర్తి పట్టణంలోని పలు వీధులలోని మురికి కాలువలను శుభ్రం చేస్తూ గ్రామపంచాయతీ సిబ్బందితో పాటు నూతన గ్రామ సర్పంచ్ మల్లెపాక సాయిబాబా ఉపసర్పంచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధులలో మురికి కాలువలను శుభ్రం చేస్తూ గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా తీర్చుతామన్నారు గత రెండు సంవత్సరాల కాలంలో సర్పంచుల పరిపాలన లేక గ్రామంలో అంతా చెత్తాచెదారాలతో నిండిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు నిధులు సరిగా రావడం లేదని పంచాయతీ సెక్రటరీలు పనులు చేయించక గ్రామంలో త్రాగునీటి సమస్య కోసం పది రోజుల నుండి ప్రైవేటు బోర్ల నుండి త్రాగునీటిని కొనుగోలు చేసి అన్ని వార్డులకు త్రాగునీరు వచ్చే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వార్డు సభ్యులు పోడేటి.నరేష్ పలువురు వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్మీ నరసింహా స్వామి దేవాలయ అభివృద్ధికి కృషి

**తుంగతుర్తి మన సాక్షి ఫిబ్రవరి 4.**



తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి ఆవాస ప్రాంతంలో గుట్టపై వెలసిన పురాతన లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాఘ పౌర్ణమి సందర్భంగా పూజలు ఘనంగా నిర్వహించారు. తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతన ప్రభుత్వంలో దేవాలయాలను అభివృద్ధి చేస్తూ కొన్ని ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా మార్చడానికి కూడా వందల కోట్ల రూపాయలను వెచ్చించడం జరుగుతుందన్నారు నూతన ప్రభుత్వం రెండు సంవత్సరాల కాల పరిమితిలో విద్య వైద్య రంగానికి అధిక నిధులను వెచ్చిస్తూ శాసనసభ్యులు మందుల సామిల్ కృషితో ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ఆశీస్సులతో జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఈ దేవాలయానికి నూతన అంగులతో గ్రామ ప్రజల సహకారంతో పురాతన లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని పునరుద్ధరణ చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సొసైటీ డైరెక్టర్లు రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల తర్వాత రైతు భరోసా

## సీఎం రేవంత్ రెడ్డి తాజా ప్రకటన

**మనసాక్షి, ఫిబ్రవరి 4 తెలంగాణ బ్యూరో :**

తెలంగాణ వ్యాప్తంగా రైతు భరోసా కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. యాసంగి పంటల సీజన్ ముగిసినప్పటికి రైతు భరోసా రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. సంక్రాంతి పండుగకు రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేస్తారని భావించినప్పటికీ ఆలస్యమైంది. అయితే రైతు భరోసా నిధులు వృధా కాకుండా ఉండేందుకుగాను ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. కేవలం పంటలు సాగు చేసిన రైతులకు మాత్రమే రైతు భరోసా నిధులు అందజేయాలని నిర్ణయించింది. అందుకుగాను శాటిలైట్ సర్వే ఆధారంగా యాసంగి సీజన్ లో రైతు భరోసా నిధులు అందజేయాలని నిర్ణయించింది. కాగా ఇటీవల శాటిలైట్ సర్వే ను ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారు పూర్తి చేశారు. ఈ నెల 6వ తేదీన ప్రభుత్వానికి సర్వే నివేదికను అందజేయనున్నారు. దాంతో రైతు భరోసా అందజేసేందుకు లైన్ క్లియర్ అయింది అని చెప్పవచ్చును. యాసంగి సీజన్ రైతులకు ఒక్కొక్క ఎకరానికి 6000 రూపాయల చొప్పున రైతుల ఖాతాలలో నేరుగా జమ చేయనున్నారు. ఇదిలా ఉండగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మిర్యాలగూడ బహిరంగ సభలో మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే రైతు భరోసా అందజేస్తామని చెప్పారు. రైతుల ఖాతాలలో నేరుగా తొమ్మిది వేల కోట్ల రూపాయలను తొమ్మిది రోజుల్లో గతంలో మాదిరిగానే జమ చేస్తామని వెల్లడించారు. ముఖ్యమంత్రి తాజా ప్రకటనతో మున్సిపల్ ఎన్నికలు వరకు.. అంటే ఫిబ్రవరి 16వ తేదీ వరకు ఆగాల్సిందే.

# రామలింగేశ్వర ఆలయంలో మహా రుద్రాభిషేకం

**గుర్రంపోడ్, ఫిబ్రవరి 4 , మన సాక్షి:**



నల్గొండ జిల్లా, గుర్రంపోడు మండలం, కొప్పోలు గ్రామంలోని పురాతన శ్రీ పార్వతి సమేత బుగ్గ రామలింగేశ్వర స్వామివారి దేవస్థానంలో బుధవారం నిర్వహించిన ద్వాదశ జ్యోతిర్లింగాలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం, మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ ఆధ్యాత్మిక వేడుకకు స్థానిక భక్తులు, పరిసర గ్రామాల ప్రజలు వేలాదిగా హాజరయ్యారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. మాజీ సర్పంచ్ గురుస్వామి తిరుగుడు లింగారెడ్డి, జ్యోతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టారు. ఆలయ కమిటీ చైర్మన్ పరమేష్ గౌడ్ ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా బూసిరెడ్డి పాండురంగారెడ్డి, మన్యం రంజిత్ యాదవ్ పాల్గొనగా, గుర్రంపోడు ఎమ్మార్వో (తహసీల్దార్) కరుణశ్రీ, రిజర్వ్ ఇన్స్పెక్టర్ బొడ్డు నగేష్ హాజరయ్యారు. స్థానిక ప్రజాప్రతినిధులలో సర్పంచ్ మారపాక శంకర్ పాల్గొన్నారు. విచ్చేసిన అతిథులకు ఆలయ కమిటీ, నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు.ప్రముఖ వేద పండితుల బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ప్రధాన పూజారులుగా అనేపర్తి రామకృష్ణ శర్మ, శివాజీ శర్మ వ్యవహరించగా, వైదిక పండితులుగా సాయి చక్రధర్ శర్మ, పులి రోహిత్ శర్మ మంత్రోచ్చారణల మధ్య రుద్రాభిషేకాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భజన బృందాలు భక్తి పాటలు, శివ కీర్తనలతో భక్తులను అలరించారు. భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ రోజు జరిగిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం ఈ నెల 15వ తేదీన రాబోయే మహా శివరాత్రి పండుగకు నాంది పలికినట్లయింది.

# అడ్వకేట్ స్వప్న హత్య నాగరిక సమాజానికే మచ్చ

**చింతపల్లి. ఫిబ్రవరి 4 మన సాక్షి..**



చేవెళ్ల యువ న్యాయవాది స్వప్న దారుణ హత్యను టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ గుండ్లపల్లి సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు. బుధవారం చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అడ్వకేట్ ప్రాక్టీస్ చేస్తున్న స్వప్న హత్య కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, ఇది ప్రత్యక్షంగా న్యాయ వ్యవస్థపై జరిగిన దాడి అని ఆయన ఆవేదన వ్యక్తం పరిచారు.

### అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకురావాలి

న్యాయస్థానాల్లో ప్రజల పక్షాన నిలబడి వాదించే న్యాయవాదులకే రక్షణ లేకపోవడం దురదృష్టకరమని సత్యనారాయణ ఆవేదన వ్యక్తపరిచారు. ఒక మహిళా అడ్వకేట్ను అతి దారుణంగా హత్య చేయడం సమాజని కే సిగ్గుచేటూ అన్నారు. ప్రజలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం రాష్ట్ర ప్రజా పాలనలో విఫలమవుతుందన్నారు. .రాష్ట్రంలో పెరుగుతున్న దాడుల దృష్ట్యా, ప్రభుత్వం తక్షణమే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ ను తీసుకురావాలని డిమాండ్ చేశారు. తద్వారా న్యాయవాదులకు వృత్తిపరమైన భద్రత కల్పించాలని డిమాండ్ చేశా రు.ఈ హత్యపై ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి వారి కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. స్వప్న హత్య కేసును ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కేసును తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టుకు అప్పగించి నిందితులకు ఉరిశిక్ష పడేలా ప్రాసిక్యూషన్ బలంగా ఉండాలి. స్వప్న కుటుంబానికి న్యాయం జరిగే వరకు న్యాయవాదులందరూ ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా టీ పి సిసి లీగల్ సెల్ వైస్ చైర్మన్ దేవులపల్లి సంతోష్ కుమార్, కన్వీనర్ పి ఆర్ వి ప్రసాద్, సభ్యులు ఎం. సత్యనారాయణ, ఎస్. లక్ష్మయ్య, రమ్య, జీవన్, ఉమేష్ తదితరులు ఈ సమావేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అభివృద్ధి చెందిన భారత్ లక్ష్యంగా 'ధనిక్ భారత్'

నల్గొండ, ఫిబ్రవరి 4, మనసాక్షి



విద్య దేశ అభివృద్ధికి ప్రధాన శక్తి అన్న దృఢ విశ్వాసంతో 'ధనిక్ భారత్' విద్యాసంస్థలు ప్రారంభమయ్యాయని సంస్థ డైరెక్టర్ మల్లవరపు బాలలత ప్రకటించారు. బుధవారం నల్గొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో 9, 10వ తరగతి చదువుతున్న వివిధ పాఠశాలల విద్యార్థులకు 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి అవగాహన కార్యక్రమాన్ని 'ధనిక్ భారత్' సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలలత మాట్లాడుతూసమతుల్య వ్యక్తిత్వం, సామాజిక బాధ్యత కలిగిన పౌరులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా లాయిడ్ గ్రూప్ వ్యవస్థాపకుడు, ప్రముఖ పరిశ్రమకవేత్త విక్రం నారాయణరావు ఆధ్వర్యంలో ధనిక్ భారత్ విద్యాసంస్థలు రూపుదిద్దుకున్నాయని తెలిపారు. పరిశ్రమ అనుభవాన్ని విద్యతో అనుసంధానం చేస్తూ, ఇన్నోవేషన్ ఆధారిత బోధనా విధానాలు, క్రమశిక్షణ గల సంస్థాగత అభివృద్ధి.. ఇవే సంస్థ తత్వమని వివరించారు.

తరగతి గదులు భవిష్యత్ నాయకులను తయారు చేసే ప్రయోగశాలలుగా మారాలనే దృక్పథంతో విద్యను కేవలం పరీక్షలకే పరిమితం చేయకుండా నాయకత్వం, ఔత్సాహికత, దేశ నిర్మాణం వైపు దారి మళ్లించడమే తమ లక్ష్యమమని తెలిపారు. అందుకే ఇంటర్మీడియట్ విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టామని, ఐఐటీలు, మెడికల్ కాలేజీలు, యూపీఎస్సీ వంటి ఉన్నత విజయాలకు ఇంటర్మీడియట్ దశే పునాది అన్న స్పష్టమైన అవగాహనతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

అనేక మంది విజయవంతమైన యూపీఎస్సీ అభ్యర్థులు, ఐఐటీ--ఎన్ఐటీ, ప్రీమియర్ మెడికల్ విద్య నేపథ్యాల నుంచే వచ్చారని గుర్తుచేస్తూ.. ఐఐటీ, జేఈఈ, నీట్ కోసం ఇంటిగ్రేటెడ్ ఇంటర్మీడియట్ ప్రోగ్రామ్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు. తక్కువ విద్యార్థి--గురువు నిష్పత్తితో, ప్రత్యేకంగా సగటు విద్యార్థులపై గరిష్ట దృష్టి సారించి వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం, స్థైర్యాన్ని పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు.

విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యా వాతావరణంతో పాటు కౌన్సిలింగ్ ద్వారా మానసిక ధైర్యం, జీవన లక్ష్యాలపై స్పష్టత కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సభ్యుడు విక్రం అజయ్ బాబు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ధనిక్ భారత్' విద్యాసంస్థల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ విక్రం సురేంద్ర బాబు, అల్ల గిరిబాబు, డాక్టర్ సలీం, డీన్ రవికాంత్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర మహోత్సవాలు

పెన్ పహాడ్. ఫిబ్రవరి 4 మన సాక్షి :



మండలంలోని చీదేల గ్రామం నుండి శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర మహోత్స వాలు 1, నుండి 7 వ, తేదీ వరకు జరిగే జాతర సందర్భంగా , చెట్ల ముకుందాపురం,లో గ్రామ సర్పంచ్, పొనుగోటి నరేందర్, ఉప సర్పంచ్, రాంపంగు భవాని-శ్రీనివాస్, పర్యవేక్షణలో, భాగంగా దేవాలయ కమిటీ ఈరోజు బుధవారం తిరుపతమ్మ - గోపయ్య, స్వాముల దేవతల విగ్రహాలను ఊరేగింపు ,ప్రభ బండ్లతో, మహిళా కోలాట బృందం, ఆటపాటలతో, డీజే, బ్యాండ్ మేళాల వాయిద్యాలతో భక్తి గేయాలు పాడుకుంటూ, గ్రామపురవీధులలో వీధి వీధి తిరుగుతూ అమ్మవారు భక్తులకు దర్శనమిస్తూ, అమ్మవారి పూజల అందుకొనుటకు భక్తిశ్రద్ధలతో మహిళలు, గ్రామ ప్రజలు, పిల్లలు, పెద్దలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఇట్టి వారం రోజులు జరిగే శ్రీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతరలో రాష్ట్రస్థాయి కోలాటాల పోటీలు, ట్రాక్టర్ రివర్స్, కబడ్డీ, నెల్లూరి వారి ఆధ్వర్యంలో డీ జోడి వారిచే డాన్స్ బేబీ డాన్స్, గోపి మెగా ఈవెంట్స్, నరసరావుపేట లైటింగ్ ప్రభ స్టేజి ద్వారా, కల్చరల్ ప్రోగ్రామ్స్ కార్యక్రమాలు, ఘనంగా జరపబడుతాయని దేవాలయ కమిటీ వారు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో చీదేల సర్పంచ్, వరికల్లు పద్మ- శ్రీనివాస్, గుడి చైర్మన్, రణబోతు శ్రీనివాసరెడ్డి, ( చెట్ల ముకుందాపురం దేవాలయ కమిటీ ) కొండమీది గోవిందరావు, మోదాల వెంకటేశ్వర్లు, అనంతల సతీష్, మిరియాల వెంకటేశ్వర్లు, సింగం వెంకన్న, మామిడి వెంకటయ్య, , కట్టెల విజయ్ కుమార్, , గడ్డం రాజశేఖర్, గండు శ్రీను, వరకల గడ్డయ్య, అన్నదేవర సతీష్, తాళ్లూరి లక్ష్మీనారాయణ, రాంపగు నాగేంద్రబాబు , రాయిరాల నాగరాజు , మిరియాల కృష్ణయ్య, చెనగాని సతీష్ , కొండమీది వీరాంజనేయులు, అనంతుల గోపాల్, వాస కృష్ణ,, ఎర్రమళ్ళ సన్నీ, సూరపల్లి సైదులు, కట్టెల వెంకటేశ్వర్లు, వాస వెంకట రాములు, వరకాల లక్ష్మయ్య, మిరియాల అంజయ్య, గడ్డం సతీష్ , అనంతుల రామకృష్ణ, గడ్డం శంకర్, మోదాల హరీష్, అంజనపల్లి అంజి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు .

# ఉపాధి హామీ పథకం కొనసాగించాలి



గరిడేపల్లి ఫిబ్రవరి 4 మనసా క్షి

ఫిబ్రవరి 12న జరుగు సమ్మె నోటీసులు గరిడేపల్లి ఎంపీ ఓ ఇబ్రహీంకి ఇవ్వటం జరిగినది కేంద్ర ప్రభుత్వ తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోళ్లను రద్దు చేయాలని 2025 నవంబర్ 21న ఇచ్చిన నోటిఫికేషన్ రద్దు చేయాలని విద్యుత్ చట్టం ఉపసంహరించాలని పేదలకు పనికొచ్చే ఉపాధి హామీని 2025 చట్టం ప్రకారం కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఎంపీ ఓకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు యాకూబ్ అమరవరపు శ్రావణ్ ఉపేందర్ రామారావు నాయక్ ఇషాక్ నవీన్ వీరబాబు నాగరాజు శేఖర్ మధు వెంకటాచారి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సమాఖ్య భవన నిర్మాణంకు శంకుస్థాపన

చింతపల్లి. ఫిబ్రవరి 4 మనసాక్షి..



చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామంలో బుధవారం నూతన మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి స్థానిక సర్పంచ్ పంబలి మాలతి వెంకటయ్య భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పంబలి మాలతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. మహిళా సాధికారికతో ఆర్థిక అభివృద్ధి మహిళలు సాధించేందుకు ప్రభుత్వం నూతన భవనాలను ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. గ్రామంలో మరిన్ని సంఘాలను ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా ముందుకు వెళ్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వడ్లకొండ నర్సింహా వార్డ్ సభ్యులు రాసిక శివకృష్ణ, నక్క సంపూర్ణ, బొడ్డుపల్లి వెంకటమ్మ, పల్లె నరసింహ, గడిగపాటి సంధ్య, వలబోతు కాశయ్య, నల్ల అనుష, పంచాయతీరాజ్ వినయ్ కుమార్, గ్రామ పెద్దలు కొడిదాల శ్రీను, మేకల వెంకటయ్య, పుంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, సన్నాయిల వెంకటయ్య, మహేష్, బొడ్డుపల్లి పరమేష్, వడ్లకొండ విజయ్ కుమార్, యాదగిరి, ఆదినారాయణ, షేక్ అబ్బాస్, చోటే మియా, గౌస్, ఎలిమినేట్ శేఖర్, నల్ల రాములు, సత్తయ్య, రజిత, శాంతమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

కేతేపల్లి ఫిబ్రవరి 04 మనసాక్షి.




కేతేపల్లి మండల కేంద్రంలో బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడలో బుధవారం జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభకు వెళ్లి అడ్డుకోకుండా ఉండటానికి తాను బిజెపికి నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం జరిగిందని బిజెపి నాయకులు తెలిపారు. తమ అరెస్టు ప్రజాస్వామికమని అన్నారు. బిజెపి రాష్ట్ర నాయకురాలు అయితగోని అనిత, జిల్లా ఓబీసీ నాయకుడు తాడోజు నరసింహ చారి, నాయకులు ఇరగదిండ్ల పద్మ, సమ్మెట విజయలక్ష్మి, రాఘవేంద్ర రాజు, తదితర బిజెపి నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేశారు.

# కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నేత

సూర్యాపేట ఫిబ్రవరి 4 మనసాక్షి



ఏఐసి సి సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ ల సమక్షంలో 31 వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి కొండపల్లి దిలీప్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో బుధవారం బిఆర్ఎస్ పార్టీకి చెందిన వెన్న కవిత శ్రీనివాస్ రెడ్డి, గుండు స్వరూప్ రెడ్డిలు వారితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షణీయమని ఏ సమస్య వచ్చిన కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోదల రంగారెడ్డి, జావిద్ బేగ్, కుంభం అనీల్ కుమార్ రెడ్డి, వీరేందర్, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ మృతిపై రిటైర్డ్ జడ్జితో విచారణ చేపట్టాలి

## మందకృష్ణ మాదిగ.




తుంగతుర్తి మన సాక్షి జనవరి 4.

తుంగతుర్తి పట్టణంలోని ఎస్సీ కాలనీలోసూర్యాపేట జిల్లా కోదాడకు చెందిన దళిత యువకుడు కర్ల రాజేశ్ మృతికి కారకులైన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ నిధుల మళ్లింపు కేసులు రాజేశ్ ను అదుపులోకి తీసుకొని నాలుగురోజుల పాటు చిలుకూరు, రూరల్ పోలీస్ స్టేషన్లకు తిప్పి చిత్రహింసలు పెట్టడంతోనే మృతి చెందాడన్నారు. అమాయక దళితులను చంపి డబ్బు ఆశ చూపడం ద్వారా నిందితులు చట్టం నుంచి తప్పించుకోలేరని పేర్కొన్నారు. రాజేశ్ కేసు విషయంలో జరిగిన పరిణామాలు చూస్తుంటే దళితుల మాన ప్రాణాలకు విలువ లేదనే విషయం స్పష్టమవుతుందన్నారు. ఒకే సామాజిక వర్గానికి చెందిన అధికారులు, ప్రజాప్రతినిధులు ఏకమై కేసును నీరు గారుస్తు న్నారని ఆరోపించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, ఆయన సతీమణి ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం బాధకరమని అన్నారు. రాజేశ్ మృతిపై హైకోర్టు రిటైర్డ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం పోలీసుల లాకప్ డెత్ ద్వారా మృతి చెందిన కర్ల రాజేష్ చిత్రపటానికి పూలమాలవలసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమన్న, ప్రజా గాయకులు ఏపూరి సోమన్న, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సర్పంచ్ మల్లెపాక సాయిబాబా, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి బోడ సునీల్, విహెచ్పిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం కాశీం,చెడుపాక గంగరాజు, కొండగడుపుల శ్రీను, తడకమళ్ళ రవికుమార్, మల్లికార్జున్ , మల్లేష్, సాయి కిరణ్, వెంకటేష్, మధు తదితరులు పాల్గొన్నారు.

# మేళ్లచెరువు జాతరకు కోటి మంజూరు

మేళ్లచెరువు,ఫిబ్రవరి04,మనసాక్షి:

మేళ్లచెరువు మహాశివరాత్రి జాతర కోసం ప్రభుత్వం కోటి రూపాయల ఫండ్స్ శాంక్షన్ చేసింది. ఈ మేరకు బుధవారం మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కార్యాలయం ఒక ప్రకటన ద్వారా తెలిపింది. ఏటా కోటి ఫండ్స్ శాంక్షన్ చేస్తున్నట్లు గానే ఈ ఏడాది కూడా ప్రభుత్వం శాంక్షన్ చేసింది. ఈ నెల 15 నుండి ఐదు రోజుల పాటు జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లు,భక్తులకు వసతుల కల్పన,అన్నప్రసాద వితరణ,ఆలయ అభివృద్ధి కోసం ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ ఎస్డీఎఫ్ నిధులు జిల్లా కకెక్టర్ పర్యవేక్షణలో వినియోగించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# ఓటు అనే ఆయుధంతో కాంగ్రెస్‌ను తరిమికొట్టాలి

## మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట ఫిబ్రవరి 4 మనసాక్షి



ప్రస్తుతం జరిగే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు అనే ఆయుధంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సూర్యాపేట మున్సిపాలిటీలోని 3, 5, 6, 22, 31, 39వ వార్డుల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించగా ఆయా వార్డుల్లో పెద్ద ఎత్తున కాంగ్రెస్, బీజేపీ, ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధికి కేరఫ్ గా ఉన్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించాలన్నారు. ఏం సాధించి ఓటు అడుగుతున్నారని కాంగ్రెసోళ్లను నిలదీయాలన్నారు. ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిందేదో చెప్పి ఓటు అడగమనాలన్నారు. రోడ్లన్నీ చెత్త, కరెంట్ కోతలు, ముురుగు దుర్వాసన, దోమల బెడద ఇదే వాళ్ల అభివృద్ధి అన్నారు. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. ఇద్దరు మంత్రులు కూడా అరాచక శక్తులనే ప్రోత్సహిస్తున్నారని ఇప్పటి దాకా అభ్యర్థులను, ఇప్పుడు ప్రజలను భయపెట్టే పనిలో ఉన్నారన్నారు. కేసీఆర్ హయాంలో చేసిన అభివృద్ధే కొనసాగించే పరిస్థితి లేదని బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పెడుతున్న ఇబ్బంది కండ్ల ముందే కనబడుతుందన్నారు. రౌడీ రాజకీయాలకు, సిండికేట్ దంధాలు మళ్లీ మొదలైనయని, అటువంటి అరాచక శక్తులను అధిలోనే అంతమొందించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. అందుకు మీ చేతిలో ఉన్న ఓటే సరైన ఆయుధమన్నారు. బీఆర్ఎస్ ప్రచారానికి ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పడుతున్నారని ఇదే ఉత్సాహంతో అన్ని వార్డుల్లో ముందుకు సాగాలన్నారు. నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు సమన్వయంతో పని చేయాలన్నారు. సూర్యాపేట ప్రజలు చాలా చైతన్యవంతులని బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మరొమారు చైతన్యాన్ని చాటాలన్నారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ రాంచందర్ నాయక్, మాజీ ప్రజా ప్రతినిధులు బి ఆర్ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాలు

చింతపల్లి. ఫిబ్రవరి 4 మనసాక్షి..



చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామానికి చెందిన రుద్ర ఫౌండేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు సమయతమవు తున్నట్లు ఆ ట్రస్ట్ చైర్మన్ యాచారపు శివ పేర్కొన్నారు. బుధవారం వారు వారు వింజమూరు గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవ చేయాలనే లక్ష్యంతో రుద్ర ఫౌండేషన్ ట్రస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని వారన్నారు. రాబోయే వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో నీటి ఎద్దడి తలెత్తకుండా సొంత ఖర్చులతో బోర్లు వేయించడంతోపాటు మోటార్లు కూడా సమకూర్చడం జరుగుతుందన్నా రు. అదేవిధంగా వాటర్ ఫిల్టర్ ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. తాను జన్మించిన గ్రామానికి సేవ చేయాలనే లక్ష్యంతో పార్టీల కు అతీతంగా ట్రస్ట్ సేవలందిస్తుందన్నారు. రుద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు, యువతకు, నిరుపేద ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. గ్రామం తో పాటు మండల పరిధిలోని ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు విస్తరిస్తామన్నారు. ఇప్పటికే గ్రామంలో కొన్ని కార్యక్రమాలు చేపట్టామని భవిష్యత్తులో మరిన్ని ప్రయోజన కార్యక్రమాలు చేపడతామని వారు పేర్కొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష, జరిమానా

వెల్దండ ఫిబ్రవరి 04 (మన సాక్షి):

మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి జైలు శిక్ష పడిన సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే బుధవారం వెల్దండ మండల పోలీసులు ఎన్ఫోర్స్మెంట్ నిధులలో భాగంగా పోలీస్ స్టేషన్ ఎదుట శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ నిర్వహించగా.. మండల పరిధిలోని గొప్పదండ గ్రామానికి చెందిన గోరేటి శివశంకర్ మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుపడ్డాడని ఎస్ఐ కురుమూర్తి తెలిపారు. కేసు నమోదు చేసుకొని కోర్టులో హాజరుపరచగా.. జూనియర్ జడ్జి జడ కావ్య నిందితునికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ. 6 వందల రూపాయల జరిమానా విధించారని ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# అభివృద్ధి చేశాను ఆదరించండి.

## ప్రచారంలో దూసుకుపోతున్న కవితా దయాకర్.

**నల్లగొండ, ఫిబ్రవరి 4,మన సాక్షి.**




పట్టణంలోని 48 వ వార్డు కార్పొరేట్ కాంగ్రెస్ అభ్యర్థి యామ కవితా దయాకర్ ప్రచారంలో రోజురోజుకు దూసుకుపోతున్నారు. వార్డులో వినూత్న ప్రచారం మొదలుపెట్టారు. తాజా మాజీ కౌన్సిలర్ కావడంతో ఆమె వార్డు సభ్యులందరికీ పరిచయం ఉండడంతో ఇంటింటికి వెళ్లి ఓటర్ల పేరు పెట్టి ఆప్యాయంగా పిలుస్తూ ఐదు సంవత్సరాలు కౌన్సిలర్ గా వార్డులో అనేక అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు చేపట్టానని, మళ్లీ ఒకసారి కార్పొరేటర్ గా అవకాశం ఇస్తే నల్లగొండ కార్పొరేషన్ అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి అధిక నిధులు తీసుకువచ్చి వార్డులో మిగిలిపోయిన అసంపూర్తి పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. ఉదయం 7 గంటల నుండి వందలాదిమంది వార్డు ఓటర్లను వెంటేసుకొని తను చేయాల్సిన పనులను వివరిస్తూ తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గడపగడపకు తిరుగుతున్నారు . గత ఐదు సంవత్సరాల కౌన్సిలర్ గా 48 వ వార్డులో సీసీ రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సమస్య వీధిలైట్ల సమస్య తో పాటు పేద విద్యార్థులకు ఆర్థిక సాయం కరోనా సమయంలో నిత్యవసరకుల పంపిణీ, నిరుద్యోగ యువతకు ఎప్పటికప్పుడు నోటిఫికేషన్ల సమాచారం మట్టి విగ్రహాలు పంపిణీ వంటి అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆశీస్సులతో తానుపోటీ చేస్తున్నానని వారి సహకారంతో 48వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. తనకు 48 డివిజన్లోఇల్లు ఇల్లు తెలుసాని ప్రతి ఓటర్ను గుర్తుపడతానని తెలిపారు. ఓటర్లు తనను ఆదరించి మళ్ళీ ఒకసారి గెలిపించాలని కోరారు.

# బీఆర్ఎస్, బిజెపిలకు డిపాజిట్లు రావద్దు

**మిర్యాలగూడ ఫిబ్రవరి 4 , మన సాక్షి :**



ప్రభుత్వం అందజేసే సంక్షేమ పథకాలు పొందిన లబ్ధిదారులంతా కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అభ్యర్థులకు డిపాజిట్లు రావద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం గూడూరు పరిధిలో ఏర్పాటుచేసిన మున్సిపల్ ఎన్నికల తొలి ప్రచార బహిరంగ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని 123 మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని ఆయన కోరారుఏప్రిల్ లో నూతన బడ్జెట్లో మరోసారి లక్షలాది ఇందిరమ్మ ఇండ్లు పేదలకు ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. అంతకుముందు 200 కోట్ల రూపాయల వ్యయంతో మిర్యాలగూడ నియోజకవర్గంలో నిర్మించనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ముఖ్యమంత్రి ప్రసంగిస్తూమున్సిపల్ ఎన్నికల నగారా మోగింది. మొదటి సమరం మిర్యాలగూడ నుండి ప్రారంభమైంది. గత రెండేళ్లలో పేదలు, గిరిజన , బడుగు, బలహీన వర్గాలు ,మహిళలు ,యువత కోసం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై ప్రజల ఆలోచన చేయాలన్నారు.గత ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు, 10 సంవత్సరాలు నిరీక్షించాల్సిన పరిస్థితి వచ్చింది. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రతిష్టాత్మకంగా రేషన్ కార్డులు ఇవ్వడమే కాకుండా మూడు కోట్ల 15 లక్షల మందికి సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. అంతకుముందు ఇచ్చిన దొడ్డు బియ్యం మిల్లర్లకు అమ్ముకోనడమే కాకుండా దానాకు పనికి వచ్చేది. సన్నబియ్యంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం . దీంతో 50 లక్షల కుటుంబాలు వెలుగు చూస్తున్నాను.
గృహ జ్యోతి కింద ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. మిర్యాలగూడ రైస్ బోల్ ఆఫ్ తెలంగాణ గా మారింది. అత్యధికంగా వరి పండించే ప్రాంతం మిర్యాలగూడ. అధునాతన రైస్ మిల్లులు ఇక్కడ ఉన్నాయని
రైతు రుణమాఫీ కింద 25 లక్షల 30 వేల మంది రైతులకు 21,000 కోట్ల రూపాయలు ఇచ్చామన్నారు.

రైతు భరోసా కింద ప్రతి ఎకరాకు 6000 చొప్పున ఒకేరోజు 9000 కోట్లు రైతుల ఖాతాలలో జమ చేసామని,
మున్సిపల్ ఎన్నికలు ముగిసిన వెంటనే మరోసారి రైతు భరోసా నిధులు రైతులకు ఖాతాలో వేస్తామన్నారు.
దేశంలోనే లక్ష 10,000 కోట్ల రూపాయలు రైతుల సంక్షేమం కోసం ఖర్చు చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించామని,ప్రతి సంక్షేమ పథకం ఆడబిడ్డలకు అందిస్తున్నామని,పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను ఒకటి 200 కోట్లతో నిర్మిస్తున్నామన్నారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా 20 వేల కోట్లతో 100 పాఠశాలలు నిర్మిస్తున్నామని, గతంలో ప్రభుత్వం ఒక్కరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇచ్చిన పాపాన పోలేదు. తమ ప్రభుత్వం మొదటి విడతలోనే నియోజకవర్గానికి 22,500 కోట్ల తో నియోజకవర్గానికి 3500 చొప్పున నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలందరూ మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు కావాలని అడుగుతున్నారు. ఏప్రిల్ లో నూతన బడ్జెట్ లో లక్షలాది ఇండ్లను పేదవారికి ఇచ్చి పేదల ఆత్మగౌరవం పెంచేందుకు బాధ్యత తీసుకుంటున్నామని చెప్పారు.రాష్ట్రం లోని అన్ని ఇరిగేషన్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం, 2 ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తాం, 70 వేల మంది యువతకు ఉద్యోగాలు ఇచ్చాం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు, స్వయం సహాయక సంఘాల మహిళలను1000 బస్సులకు యజమానులను చేశామన్నారు. 27 వేల కోట్ల రూపాయలను జీరో వడ్డీకి మహిళలకు రుణాలు ఇప్పించామని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీలలో 17472 కోట్ల రూపాయలు ఖర్చు చేసామని, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని మున్సిపాలిటీలలో 2028 కోట్లు ఖర్చు చేశామన్నారు.భవిష్యత్తులో వేలాది కోట్ల రూపాయలను తెచ్చి అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ,జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడారు సమావేశానికి అధ్యక్షత వహించిన మిర్యాలగూడ శాసనసభ్యులు మిర్యాలగూడ అభివృద్ధికి నూతన మంజురీలకు పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, శాసనసభ్యులు బాలు నాయక్ ,వేముల వీరేశం, పద్మావతి రెడ్డి, వంశీకృష్ణ, కుందూరు జైవీర్ రెడ్డి, వేముల వీరేశం, మందుల సామెల్, పర్యాటకశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం తదితరులు ఉన్నారు.





# శాంతినికేతన్ లో ఘనంగా సోపరిపాలన దినోత్సవం




**చింతపల్లి. ఫిబ్రవరి 4 మన సాక్షి.**

చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో బుధవారం స్థానిక శాంతినికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఘనంగా సోపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు వేషాధరణలతో వివిధ పాత్రలు పోషించారు. ముఖ్యమంత్రిగాపోలిశెట్టి వైష్ణవి, డిప్యూటీ సీఎం గా జోసఫ్, విద్యా శాఖ మంత్రిగా నిదా తబస్సు మ్, హోం శాఖ మంత్రిగా సహస్ర, ఎంపీలుగా సుమయ్య, ఫర్హ, ఎమ్మెల్యేలుగా శివకుమార్, నందకిషోర్, శ్రీజ, నిత్యశ్రీలు వివిధ వేషధారణలతో నటించారు. అనంతరం వివిధ పాత్రలలో పోషించిన విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ బోదాస్ శ్రీనివాస్ గుర్తింపు మెమొంటో బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాఠశాల సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్ లో చిన్నారులకు అక్షరాభ్యాసం

**చింతపల్లి. ఫిబ్రవరి 4 మనసాక్షి.**



చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ నల్ల సుమిత రఘు మా రెడ్డి బుధవారం గ్రామంలోని అంగన్వాడి సెంటర్ ను పరిశీలించి చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారులకు ప్రభుత్వం అందించే పౌష్టిగా ఆహార పదార్థాలు సక్రమంగా అందించాలన్నారు. అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు కూడా బాలామృతం గుడ్డుపాలు , పిండి అందజేయాలన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ వార్డు సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సామేలు మృతి బాధాకరం



**నడిగూడెం ఫిబ్రవరి 04,మన సాక్షి:**

మండలంలోని వేణుగోపాలపురం గ్రామానికి చెందిన కందుల సామెల్( 74) మృతి చెందటం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామాపురం సర్పంచ్ బూత్కూరి వెంకటరెడ్డి, నడిగూడెం సర్పంచ్ దున్నా శ్రీనివాస్ అన్నారు. బుధవారం మృతుని నివాసం వద్ద పార్థివ దేహం పై పార్టీ జెండా కప్పి,పూలమాలలేసే నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో గ్రామ సర్పంచ్ వేల్పుల సోమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్ కుమార్, పార్టీ నాయకులు పందిరి వెంకటరెడ్డి, గుండు విజయరామారావు,షేక్ మౌలానా, దాసరి రవి, సంపతి శ్రీరాములు,గుండోజు శ్రీను,ఆవుల వెంకన్న,అల్లి వెంకన్న,పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# లోక్‌సభలో విపక్ష సభ్యుల ఆందోళన

## నేటికి వాయిదా వేసిన స్పీకర్ ఓం బిర్లా

న్యూఢిల్లీ:విపక్ష సభ్యుల ఆందోళనల మధ్య లోక్‌సభ గురువారం నాటికి వాయిదా పడింది. షెడ్యూల్ ప్రకారం రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. లోక్‌సభలో ప్రసంగించాల్సి ఉంది. అయితే మోదీ ప్రసంగానికి ముందే సభను స్పీకర్ గురువారానికి వాయిదా వేశారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే క్రమంలో అధికార, విపక్ష సభ్యుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతుండటంతో సభ బుధవారం నాడు మూడుసార్లు వాయిదా పడింది. తొలుత సభ ప్రారంభం కాగానే భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చ జరపాలంటూ విపక్ష సభ్యులు పట్టుబట్టడంతో గందరగోళ పరిస్థితుల మధ్య మధ్యాహ్నం 12 గంటల వరకూ లోక్‌సభ వాయిదా పడింది. దీంతో విపక్ష సభ్యులు పార్లమెంటు మెట్ల వద్ద ప్లకార్డులతో నిరసనకు దిగారు. మోదీ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం 12 గంటలకు సభ తిరిగి ప్రారంభం కాగానే మళ్లీ గందరగోళం తలెత్తింది. దీంతో మధ్యాహ్నం 2 గంటలకు సభలో సమాధానం ఇస్తానని కేంద్ర మంత్రి పీయూష్ గెయల్ చెప్పడంతో సభ రెండోసారి వాయిదా పడింది. తిరిగి 2 గంటలకు సభ ప్రారంభం కాగానే పీయూష్ గోయల్ మాట్లాడుతుండగా.. 8 మంది ఎంపీలను సమావేశాల నుంచి బహిష్కరించడంపై స్పీకర్ ఓం బిర్లాకు వ్యతిరేకంగా విపక్ష సభ్యులు ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినాదాలు చేశారు. దీంతో సాయంత్రం 5 గంటలకు సభ వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. తిరిగి సభ ప్రారంభమై మోదీ ప్రసంగించాల్సి ఉండగా దీనికి ముందే స్పీకర్ సభను గురువారానికి వాయిదా వేశారు.

# వేములవాడలో బిజెపి జెండా ఎగరేస్తాం



వేములవాడ: వేములవాడ మున్సిపాలిటీని భాజపా కైవసం చేసుకోవడం ఖాయం అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. నిధులిచ్చేది మోదీ... తెచ్చేది నేను. మరి కాంగ్రెస్, భారాసకు ఎందుకు ఓట్లేయాలి?కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటైనా అమలు చేశారా? అని ప్రశ్నించారు. సిరిసిల్ల, వేములవాడలో జరిగిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్ పాల్గొన్నారు. మహిళలకు రూ.2500, తులం బంగారం, స్కూటీ ఇచ్చారా? అవ్వాతాతలకు రూ.4 వేల పెన్షన్ ఇచ్చారా? నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారా? నిరుద్యోగ భృతి ఇచ్చారా? పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజల రక్తాన్ని పీల్చి పిప్పి చేశారు. కేంద్రం నిధులిస్తే కమిషన్లు దండుకున్నారు. మళ్లీ దొంగ హామీలతో
కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మీ ముందుకు వస్తున్నారు. ఎందుకు ఓటేయాలంటూ ఆ రెండు పార్టీలను నిలదీయండని బండి సంజయ్ పిలుపునిచ్చారు. వేములవాడ ఎమ్మెల్యే భాజపా కార్యకర్తలను బెదిరిస్తుంటే పోలీసులు వంతపాడతారా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పద్ధతి మార్చుకోకపోతే వేములవాడలోనే కూర్చుంటా.. మీ డీజీపీ, ఎస్పీని ఇక్కడికి రప్పించాల్సి ఉంటుంది అంటూ.. సిరిసిల్ల
పోలీసులను కేంద్ర మంత్రి బండి సంజయ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా పోలీసుల తీరుపై విరుచుకుపడ్డారు. మా రిక్వెస్ట్‌ను చేతగానితనంగా భావిస్తున్నారా? ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని లేదా అని అన్నారు. సిరిసిల్ల సీఐ క్రిష్ణ.. భాజపా నాయకులు, సిబ్బందిపై దాడి చేసి ఓవరాక్షన్ చేశారని బండి సంజయ్ మండిపడ్డారు. తక్షణమే విధుల్లోంచి తప్పించకపోతే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

# మల్లారెడ్డి పల్లిలో ఉపాధి పనులు ప్రారంభం

**చింతపంపల్లి. ఫిబ్రవరి 4 మనసాక్షి.**



ఉపాధి హామీ పథకం కింద చేపట్టి పనులు శ్రద్ధ వహించి నాణ్యతతో చేయాలని మల్లారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘు మా రెడ్డి అన్నారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని మల్లారెడ్డి పల్లి గ్రామంలో గ్రామంలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి ఆమి పథకంతో ఎంతోమంది గ్రామ ప్రజలకు ఉపాధి కలుగుతుందని కూలీలు చేపట్టే పనులు పారదర్శకంగా ఉండాలని ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అధికారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు వార్డు సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

## జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 4, మనసాక్షి ;**



హాస్టల్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, నిరంతరం అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లను ఆదేశించారు. బుధవారం అయన మిర్యాలగూడ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల సంక్షేమ హాస్టల్ (ఏ) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ గదులు, స్టోర్, కిచెన్, విద్యార్థులకు అందించే భోజనం, బియ్యం, ఇతర వంట సామాగ్రిని తనిఖీ చేశారు.మెనూ, స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి బాగా చదువుకోవాలని చెప్పారు అంతేకాక స్వీయ రక్షణ పై సూచనలు చేశారు.హాస్టల్లో టీఎస్ఈ ఐడబ్ల్యుసి నిధులద్వారా హాస్టల్ లో మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థినిలకు నిర్వహించాలని ఆదేశించారు.

# రూ. 15 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్ ఈ

**కూకట్ పల్లి, ఫిబ్రవరి4(మన సాక్షి):**



కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో సూపరిండెంట్ ఇంజినీర్ పి.చిన్నా రెడ్డి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకి చిక్కాడు. ఏసిబి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... కూకట్ పల్లి జోనల్ కమిషనర్ పరిధిలోని అల్వాల్, కూకట్ పల్లి, మూసాపేట్ సర్కిళ్లలోని చెరువులలో గుర్రపుడెక్క, పూడికతీత పనులు చేపట్టిన ఓ కాంట్రాక్టర్ తనకు రావలసిన బిల్లుల కోసం సూపరిండెంట్ ఇంజినీర్ పి.చిన్నా రెడ్డిని సంప్రదించి తనకు రావలసిన కోటి 40 లక్షల రూపాయల బిల్లులను విడుదల చేయమని విజ్ఞప్తి చేశాడు. ఆ మొత్తాన్ని విడుదల చేసేందుకు తనకు 40 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని చిన్నా రెడ్డి డిమాండ్ చేయగా తాను అంత ఇచ్చుకోలేనని కాంట్రాక్టర్ తెలపటంతో 30 లక్షలకు తగ్గేది లేదని చిన్నా రెడ్డి తెలుపగా, తాను 30 లక్షలు సైతం ఒకే సారి ఇచ్చుకోలేనని విడతల వారిగా ఇచ్చేందుకు కాంట్రాక్టర్ సుముఖత వ్యక్తం చేశాడు. ఆ కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకి ఫిర్యాదు చేయటంతో నేడు మొదటి విడతగా 15 లక్షల రూపాయలు, చిన్నా రెడ్డి వద్ద కంప్యూటర్ ఆపరేటర్ గా పని చేస్తున్న ప్రవీణ్ చేతికి అందజేస్తుండగా, ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రంగారెడ్డి రేంజ్ ఏసిబి డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.